1page 9_1page 9.qxd 08-04-2023 PM 11:14 Page 1


# కర్నూలు | నంద్యాల వార్త




9 ఏప్రిల్ , 2023 ఆదివారం ణ్వార్కిగి 4


# ఈనెల 15వ తేది వరకు మిషన్ వాత్సల్యపథకంకు ధరఖాస్తు

**- తల్లిదండ్రులు మరణించిన పిల్లలకు ఈ పథకం వర్తింపు**
**- నెలకు రూ.4 వేలు - 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం**



**నంద్యాల విద్య, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** బాల న్యాయ చట్టం 2015 ప్రకారం చిన్నపిల్లలు, 0 నుంచి 18 సంవత్సరాల వయసు మధ్యగల పిల్లలకు తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరు లేని చిన్నారులకు వైద్య మరియు అభివృద్ధి అవసరాలు తీర్చడానికి కొంత సహాయం అందించ డానికి కేంద్ర ప్రాయోజిత పథకమైన మిషన్ వాత్సల్య స్కాలర్‌షిప్ పథకాన్ని అందించేందుకు ఈనెల 15 తేదిలోపల విద్యార్థులు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటన జారీచేసింది. ఈచిన్నారులకు నెలకు రూ.4 వేలు అందిస్తుంది. ఒకే కుటుంబంలో ఇద్దరు పిల్లల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. వితంతు, విడాకులు తీసుకున్న వారి పిల్లలు, ప్రాణాంతకవ్యాధులతో బాధపడుతన్న వారి పిల్లలు, తల్లి లేదా తండ్రి మరణించిన వారి పిల్లలకు ఈపథకానికి అర్హులు. కోవిడ్-19 కరోనా వల్ల తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు ఏవరైతే పిఎంకేస్ పథకం కింద నమోదు అయిన పిల్లలు కూడ అర్హులే. రెసిడెన్షియల్ స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులకు ఈపథకం వర్తించదు. కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.96 వేలకు మించి ఉండరాదు. ఈపథకం కేంద్రం 60 శాతం రూ.2,400, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం రూ.1600లు నిధులు సమకూర్చి అందిస్తుంది 15 సంవత్సరాలు నిండే వరకు ఈ మిషన్ వాత్సల్యపథకం అమలులో ఉంటుంది. పిల్లలు 30 రోజులకు మించి పాఠశాలలకు హాజరుకాని యేడల స్కాలర్‌షిప్ నిలుపుదల చేయడం జరుగుతుంది. తల్లిచనిపోయి, తండ్రి వేరే వివాహం చేసుకుంటే అటువంటి పిల్లలకు ఈ పథకం రాదు. ఎందువల్ల తండ్రి,పినతల్లి ఉన్నట్లు ఉంటుంది కాబట్టి. వీటికి బాలుర, బాలికల జనన ధృవీకరణ పత్రం, అధార్‌కార్డు, తల్లిదండ్రి అధార్‌కార్డు, తల్లి లేదా మరరణ ధృవీకరణ పత్రం, మరణ కారణం. గార్డియన్ అధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోటో, స్టడి సర్టిఫికెట్‌తో పాటు అన్ని వివరాలు ఈనెల 15 లోపల దరఖాస్తు చేసి అంగన్‌వాడీ కేంద్రంలో అందించాలన్నారు.

# అభ్యర్థుల ప్రకటనపై.. అంతర్‌యుద్ధం..!




- టిడిపి పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల పేర్లు ఖరారు..
- 11 నియోజకవర్గాలు ఎంపిక
- టిక్కెట్ మాకంటే....మాకే...
- పోటీలో పలువుర్లు శ్రీస్వేఖజుదశ్కిగి
- నంద్యాల, ఆళ్లగడ్డ, నందికోట్కూరు అభ్యర్థుల ప్రకటనపై అంతర్‌యుద్ధం

**నంద్యాల, ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి రాష్ట్రంలో మూడు స్థానాలు కైవసం చేసుకోవడంతో మంచి ఊపుమీద తెలుగుదేశం అంచనాలు ఆకాశానంటాయి. ఆ కోవలోనే కర్నూలు ఉమ్మడి జిల్లాలో టిడిపి అభ్యర్థుల పేర్లను నారా చంద్రబాబు నాయుడు ప్రకటిస్తు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంఘటనలున్నాయి. సహజంగా చంద్రబాబు నాయుడు నామినేషన్ల చివరి రోజు వరకు కూడ అభ్యర్థులను ఖరారు చేయరనే భావన ఉండేది. ఎన్నికలకు ఇంకా పది నెలల సమయం ఉండగానే అభ్యర్థులను ఖరారుచేయడం విశేషం. మోహమాటంతో ఎంపికచేసి అభ్యర్థుల వల్ల పరాజయం కాకుండా ఉండేందుకు కొత్త ఎత్తుగడ వేశారు. పనిచేయనివారికి టిక్కెట్ ఇవ్వనని ఖరాఖండిగా తేగేసి చెప్పారు. అభ్యర్థుల ఎంపిక ఒక కొలిక్కిరాగానే సీటు దక్కని అసంతృప్తి నేతలను బుజ్జగించడానికి వీలౌతుందని ఆయన ముందుగానే ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 11 మందిని ఎంపిక చేశారు. మిగిలిన మూడు నియోజకవర్గాలు నంద్యాల, ఆళ్లగడ్డ, నందికోట్కూరు నియోజకవర్గాల పరిస్థితిపై మల్లగుల్లాలు పడుతున్నారు.

• వివరాలు 2లో

# శ్రీ సుశమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు

- టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ
- విశేష పంచామృతాభిషేకం చేసిన పీఠాధిపతి
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు




**మంత్రాలయం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతి అయిన శ్రీ సుశమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని శ్రీ సుశమీంద్రతీర్థుల బృందావనానికి పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేశారు. నిత్యపూజల్లో భాగంగా స్వామివారికి సు ప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, పల్లకిసేవ, ఊంజల్ సేవ తదితర పూజలు నిర్వహించారు. శ్రీసుశమీంద్రతీర్థుల బృందావనాన్ని వివిధ రకాల రంగుల పుష్పాలతో అలంకరించారు. ఈ వేడుకల సందర్భంగా శ్రీ సుశమీంద్రతీర్థుల బృందావనానికి టిటిడి జెఈఓ వీరబ్రహ్మేంద్ర పట్టువస్త్రాలు తీసుకువచ్చారు. టిటిడి అధికారులకు శ్రీమఠం అధికారులుసాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం పీఠాధిపతి పట్టువస్త్రాలను బృందావనానికి సమర్పించారు. మూలరాముల పూజ నిర్వహించి, శ్రీ సుశమీంద్రతీర్థుల చిత్రపటాన్ని స్వర్ణరథంపై ఉంచి శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తుల మధ్య ఊరేగించారు. విశేష పంచామృతాభిషేకం చేసి భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. ఊంజల మంటపంలో శ్రీమఠం పండితులతో భక్తులకు ప్రవచనాలు అందించారు. ఈ వేడుకల్లో ఏపి నుండే కాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డుగ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవ విశ్వాసమునకు పునాది.. పునరుత్థానము..!

**- సమాధిపై యేసు జయం... మరణంపై క్రీస్తు విజయం..**
**- నేడు ఈస్టర్ సండే..**



**"విమోచకుడిగా జన్మించి సిలువ మరణం, తద్వార విజయం పొందిన యేసు నిజముగా లోక రక్షకుడై మరణం యొక్క బలము గల వానిని అనగా అపవాదిని (సాతానును) పునరుత్థాన (మృతి నొంది తిరిగి లేచుట) బలము ద్వారా ఓడించెను.. ఈ విజయము క్రైస్తవ విశ్వాసానికి పునాది.. యేసుక్రీస్తు సజీవుడుగా సేవ చేసిన దినములలో చెప్పినట్లు గానే ఆయన మరణమును జయించి పునరుత్థాడయ్యెను.. విశ్రాంతి దినం గడిచిన తరువాత ఆదివారం తెల్లవారుచుండగా వేకువన్త్రీలు తాము సిద్ద పరిచిన సుగంధ ద్రవ్యంతో యేసు సమాదిని దర్శించగా"యేసు లేచియున్నాడు.. ఆయన ఇక్కడ లేడు..సజీవుడైన వానిని సమాధులలో ఎందుకు వెదకుచున్నారనే" సందేశం దూత ద్వారా అందించబడింది.. ఆయన మరణ పునరుత్థానాలను గురించి ముందుగానే తెలియజేసెను..తాను యెరుషాలేమునకు వెళ్లి పెద్దల చేతను, ప్రధాన యాజకుల చేతను, శాస్త్రుల చేతను, అనేక హింసలు పొంది, చంపబడి, మూడవ దినమున లేచుట అగత్యమనే సత్యాన్ని శిష్యులకు యేసు ఆయా సందర్భాలలో తెలియజేస్తూనే వచ్చాడు".**

**కోసిగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ప్రపంచంలో మూడు రకాల సమాధులు ఉన్నాయని క్రైస్తవుల నమ్మకం. ఇందులో ఒకటి శవసమాధి, రెండు జీవసమాధి, మూడు ఖాళీసమాధి. మరణించిన వారిని పాతిపెట్టడం శవసమాధి... ప్రాణంతో సమాధిలోకి వెళ్లే వారిది జీవసమాధి...ఇక మూడవ సమాధి ప్రపంచంలో ఎక్కడ లేదు. అది కేవలం యేసు క్రీస్తుదేనని ప్రపంచ క్రైస్తవుల ప్రగాఢ నమ్మకం, విశ్వాసం. అందుకే యేసుక్రీస్తు స్వయాన తానే ఇలా చెపుతున్నాడు.. "నేనే పునరుత్థానను, జీవమునై ఉన్నాను, నాయందు విశ్వాసం ఉంచువారు మరెన్నటికి చనిపోరు" అన్నది ఈ పునరుత్థానంలో ఉన్న సూక్ష్మ సందేశం. దీనిని ఓ సారి బైబిల్ పరంగా పరిశీలిస్తే.. గుడ్‌ఫ్రైడే రోజు అంటే శుక్రవారం సిలువపై మరణించిన యేసు దేహాన్ని తనకు ఇమ్మని అరిమతయి యోసేపు అనే వ్యక్తి ఆ దేశపు న్యాయమూర్తి పిలాతును అడుగుతాడు. ఆయన అనుమతితో యేసు దేహాన్ని సిలువనుండి క్రిందికి దించి సన్నపు నారాబట్టతో చుట్టి కొత్తగా చేసిన రాతి సమాధిలో ఉంచుతారు. దీనిని గమనించిన రోమా సామ్రాజ్యపు అధికారులు రాతి సమాధికి అడ్డంగా ఒక పెద్ద బండరాయి ఉంచి దానికి బలమైన గొలుసులతో బంది చేసి దానిని సీజ్ చేసి సీల్ వేస్తారు. అయితే మూడవ రోజు ఆదివారం తెల్లవారుతుండగా మగ్ధలేనే మరియా, యోహన్న, యాకోబు తల్లి మరియ మరి కొంత మంది

# నూతన ఎస్పీగా కృష్ణ కాంత్



### ఆక్టోపస్ ఎస్పీగా సిద్ధార్థ కౌశల్

రాష్ట్రంలో జరిగిన ఐపిఎస్ అధికారుల సాధారణ బదిలీలలో జిల్లా ఎస్పీ బదిలీ అయ్యారు. ఆ మేరకు శుక్రవారం అర్ధరాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఐపీఎస్ ల బదిలీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. పలువురు అధికారులు తమకు ఫలానా పోస్టింగ్ కావాలంటూ వారి వారి పరిధిలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి ఆదేశాలు విడుదల చేశారు. కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న సిద్ధార్థ కౌశల్‌ను ఆక్టోపస్ ఎస్పీగా బదిలీ చేశారు. డీజీపీ కార్యాలయం అనుబంధంగా ఆక్టోపస్ పనిచేస్తుంది. గడిచిన తొమ్మిది నెలలుగా ఆయన జిల్లాలో ఎస్పీగా పని చేశారు. ఆయన పని చేసిన కాలంలో లోకఅదాలత్‌లో కేసులు రాజీ చేయించడంలో మంచి గుర్తింపు పొందారు. అదే సమయంలో కేసుల సంఖ్య తగ్గించాలని కోణంలో పోలీసు అధికారులను ఆయన ఒత్తిడి చేయడంతో చాలా స్టేషన్లలో కేసులు కట్టడం తగ్గించేశారు. వచ్చిన చాలా ఫిర్యాదులను సివిల్ పంచాయతీ రూపంలో సెటిల్మెంట్ చేసే వారని అభియోగాలు ఉన్నాయి. అంతేగాక ఫ్యాక్షన్ హత్యలు, దొంగతనాలు చివరకు పోలీస్ స్టేషన్లోనే దింగతనం ఇలాంటివి ఆయన పనిచేసిన సమయంలో మాయని మచ్చలుగా నిలిచిపోయాయి.

కొత్తగా రానున్న ఎస్పీ కృష్ణ కాంత్ పొరుగున ఉన్న అనంతపురం జిల్లా వాసి కావడం గమనార్హం. రాయలసీమ జీవన విధానంపై అవగాహన ఉన్న కృష్ణకాంత జిల్లాలో తన ప్రత్యేకత చాటుకునే అవకాశం ఉంది. అన్నింటిని మించి ఎస్పీగా ఇది ఆయన మొదటి స్థానం. 2017 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన కృష్ణ కాంత్ మొట్టమొదట చింతూరు లో గ్రేహౌండ్స్ విభాగం అడిషనల్ ఎస్పీగా పనిచేశారు. తర్వాత రంపచోడవరం ఓ ఎస్ డి గా పనిచేశారు. ప్రస్తుతం ఆయనను కర్నూలు జిల్లా ఎస్పీగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అనంతపురం జిల్లా గుత్తి పట్టణానికి చెందిన కృష్ణకాంత్ బయోటెక్నాలజీలో ఎంఎస్సీ పూర్తి చేశారు. ఆయన భార్య ప్రవీణ వైద్య విద్యను అభ్యసించారు. ప్రస్తుతం ఆమె గృహిణిగా ఉన్నారు. కృష్ణకాంత్ జిల్లాకు రావడంపై జిల్లా ప్రజలు చాలా ఆశలు పెట్టుకున్నారు గత ఎస్పీ కాలంలో చోటు చేసుకున్న వైఫల్యాలను సరి చేయడంతో పాటు ఖచ్చితంగా లా అండ్ ఆర్డర్ ను అమలు చేస్తారని భావిస్తున్నారు. ముఖ్యంగా కౌశల్ కన్నా ముందు ఉన్న సుధీర్ కుమార్ రెడ్డి ఎస్పీగా ఉన్న సమయంలో జిల్లా చాలావరకు ప్రశాంతంగా ఉన్నది అనడంలో సందేహం లేదు. మళ్లీ అలాంటి రోజులు వస్తాయన్న ఆశ ప్రజాసంఘాలవారు వ్యక్తం చేస్తున్నారు.

## 10వ తరగతి ఇంగ్లీషు పరీక్షకు 415 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రెండవ శనివారం అయినప్పటికి రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి ఇంగ్లీషు పరీక్ష నంద్యాల జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించారు. 125 పరీక్ష కేంద్రాల్లో 22,628 మంది పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా 22,213 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 98.17 శాతం హాజరు కాగ 415 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డిఇఒ 9 పరీక్ష కేంద్రాలు, 5 ప్లయింగ్‌స్క్వాడ్‌లు, స్క్వాడ్ టీమ్‌లు 24 పరీక్షా కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనరు 4 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాల్లో సిట్టింగ్‌స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామని డిఇఒ తెలిపారు.

సార్వత్రిక విద్యాపీఠంలో 10, ఇంటర్ పరీక్షల్లో 190 గైర్హాజరు: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహి ంచబడుతున్న సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో నంద్యాల జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. నంద్యాల జిల్లాలో ఓపెన్ స్కూల్ పదవ తరగతి 6 పరీక్ష కేంద్రాల్లో 849 మంది విద్యార్థులకు గాను 769 మంది విద్యార్థులు హాజరయ్యారు. 80 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలు 8 పరీక్షా కేంద్రాల్లో 1356 మంది విద్యార్థులకు గాను 1246 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 110 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను డిఇఒ అనురాధ, సార్వత్రిక విద్యాపీఠం జిల్లా సమన్వయ కర్త లక్ష్మీనారాయణ, ప్లయింగ్‌స్క్వాడ్‌లు 14 పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

# ఘనంగా రన్ ఫర్ జీసస్



**కర్నూలు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** క్రీస్తుకై పరుగులో మనమంతా కలిసి నడుదాము అని నీతి మంతుడైన క్రీస్తు ఈ లోకంలో చూపిన ప్రేమ , శాంతి , సమాధానం మానవాళి అలవర్చుకోవాలని కర్నూల్ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అభిప్రాయ పడ్డారు. స్థానిక చిల్డ్రెన్స్ పార్క్ రోడ్ లోని ఆర్ సి యం కాథలిక్ చర్చిలో శనివారం నాడు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ , మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు , మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి రన్ ఫర్ జీసస్ చైర్మన్ ఆర్ ఆర్ డి సంజీవరావు , కాథలిక్ చర్చి పాస్టర్ చౌడప్ప అంథోని, రెవ. కరుణాకర్ , ఫ్రెడ్డి పాల్, పి.విజయ్ కుమార్, రన్ ఫర్ జీసస్ కన్వీనర్ సుధీర్, కార్యదర్శి బి.జయకర్, ట్రెజరర్ సురేష్, పాల్గొన్నారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ యేసు క్రీస్తు నడిచిన మార్గం లో ప్రేమ , సేవ , త్యాగం నేర్పిన దారిలో నడవడానికే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలుపుతూ క్రీస్తు కై పరుగు నిర్వహిస్తున్నామని చర్చ్ ప్రీస్టులు, గురువులు తెలిపారు. అనంతరం అతిథులు గాలిలోకి బెలున్స్ వదిలారు , ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ జండా ఊపి పెరుగును ప్రారంభించారు , పార్క్ రోడ్ లోని క్యాథలిక్ చర్చ్.లో ప్రారంభమై సి యస్ ఐ చర్చ్ , స్టేట్ బాంక్ సర్కిల్లో ఐదు రోడ్ల కూడలి నుండి మౌర్య ఇన్ , రాజవిహార్ , కలెక్టరేట్ మీదుగా సి కాంప్ ప్రార్ధన మందిరంలో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో కర్నూల్ టి డి పి ఇంఛార్జి టి జి భారత్ పాల్గొని అభినందనలు తెలిపారు , నగరంలో ని పలు చర్చ్ సంఘాల సభ్యులు క్రైస్తవుల జండాలు తో క్రీస్తూ లోక రక్షకుడు , క్రీస్తు లోకానికి వెలుగుగా వున్నాడని , క్రీస్తు లోక రక్షకుడు అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రన్ ఫర్ జీసస్ కార్యనిర్వాహక కమిటీ జాన్ చంద్రమోహన్ , పి సునీల్ కుమార్ , పాల్ విజయ్ కుమార్ , సుశాంత్ , సుధాకర్, ఈ ఎస్ టి సభ్యులు స్టాన్లీ జోన్స్ , డేవిడ్ పాల్ , సోమన్న , జైపాల్ , భాను సాగర్ , శాంత కుమారి , ప్రకాష్ ,ఇమ్మునియెల్ మోసెస్ తదితరులు పాల్గొన్నారు.





## జాయింట్ కలెక్టర్‌గా.. నారపురెడ్డి మౌర్య

**: ఒక్కరోజు కూడా పనిచేయని వికాస్ మర్మత్**

**కర్నూల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నారపరెడ్డి మౌర్యను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆ క్రమంలో వికాస్ మరమ్మత్ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు జాయింట్ కలెక్టర్గా కర్నూలు జిల్లాలో చార్జి తీసుకున్నారు. అయితే ఆయన చార్జి తీసుకున్న ఆరు గంటలలోపే ఆయన బదిలీ ఉత్తర్వులను రద్దుచేసి, అదే స్థానానికి నారపరెడ్డి మౌర్యను నియమించినట్లు ఆదేశాలు విడుదలయ్యాయి. కడప జిల్లాకు చెందిన మౌర్య గతంలో కర్నూలు ఉమ్మడి జిల్లా లో జాయింట్ కలెక్టర్గా పని చేశారు. అప్పట్లో ఆమె హౌసింగ్ విభాగాన్ని పర్యవేక్షించారు. తర్వాత జిల్లాల విభజన నంద్యాల జిల్లాకు కేటాయించబడ్డారు. తాజాగా మెటర్నటీ లీవ్ లో వెళ్లారు. ప్రస్తుతం సెలవులు పూర్తి అవడంతో తిరిగి విధుల్లో చేరనున్నారు. ఈ తరుణంలో ఆమెను మళ్లీ కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నియమించారు.

## శ్రీ మద్దిలేటి స్వామికి రూ.8.45లక్షల ఆదాయం

**బేతంచెర్ల, ఏప్రిల్8, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి శనివారం రూ.8,45,711ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామ చంద్రుడులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారికి వివిధ రూపాలలో మొక్కులు చెల్లించుకు న్నారు. స్వామివారి దర్శనానికి లడ్డూ ప్రసాదాల విక్రయాలు, కేశఖండన, వసతి గృహాల అద్దెలతోపాటు వివిధ సేవల రూపంలో ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు. ఇందులో కర్నూలు జిల్లా కర్నూలు మండలం నందనపల్లెకు చెందిన ఈ. రేణుకాదేవి జ్ఞాపకార్థం ఆమె భర్త ఆంజనేయులు గౌడ్, కుమారుడు, కోడలు స్వామివారి ఆలయ తలుపుల కోసం రూ.2లక్షల చెక్కును విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు. స్వామిఅమ్మవార్లను దర్శించు కునేందుకు వచ్చే భక్తులు కోవిడ్-19 నిబంధనలు పాటించాలని వారు కోరారు.



# ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లా మహాసభలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి ఆహ్వానం

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్8, ప్రభాతవార్త:** ఈనెల 12వ తేదిన జరిగే ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లా యూనియన్ మహాసభలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని విశిష్ఠ అతిథిగా హాజరుకావాలని నంద్యాల ఏపీయుడబ్ల్యూజే యూనియన్ నాయకులు శనివారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని స్వగృహంలో కలిసి ఆయనకు ఆహ్వానపత్రికను అందజేశారు.ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లా యూనియన్ నాయకులు శ్యామ్‌సుందర్‌లాల్,మధుబాబు,చలంబాబు,ఉస్మాన్ బాషా,సూర్య రిపోర్టర్ బాషాలు మాట్లాడుతూ ఈనెల 12వ తేది బుధవారం నంద్యాలలోని ఆర్‌కే ఫంక్షన్‌హాల్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ మేరకు నంద్యాల జిల్లాలోని జర్నలిస్ట్ మిత్రులు బుధవారం ఉదయం 9 గంటలకు నంద్యాల ఆర్‌కే ఫంక్షన్‌హాల్ నందు హాజరుకావాలని వారు కోరారు.అదే విధంగా ఈ సమావేశానికి ప్రతిఒక్క జర్నలిస్ట్ సోదరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశాలాం ధ్ర గుండం హరికృష్ణారెడ్డి,వార్త రూరల్ జి.వి.సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## అభ్యర్థుల ప్రకటనపై అంతర్‌యుద్ధం

**తరువాయి..** పాణ్యంలో గౌరుచరితారెడ్డి, కర్నూలులో టిజి భరత్, మంత్రాలయంలో తిక్కారెడ్డి, బనగానపల్లెలో బిసి జనార్ధన్‌రెడ్డి, డోన్‌లో ధర్మవరం సుబ్బారెడ్డి, కోడుమూరులో ఆకెపోగు ప్రభాకర్, శ్రీశైలంలో బుడ్డారాజశేఖర్‌రెడ్డి, ఆధోనిలోని మీనాక్షినాయుడు, ఎమ్మిగనూరులో జయనాగేశ్వర్‌రెడ్డి, పత్తికొండలో కెఇ శ్యాంబాబు, ఆలూరులో కోట్ల సుజాతమ్మలు పోటీ చేయడం ఖాయమయినట్లు టిడిపి వర్గాలు భావిస్తున్నా యి. మిగిలిన మూడు నియోజకవర్గాల్లో స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డలో భూమా అఖిల ప్రియ, నియోజకవర్గ ఇంచార్జీలుగా కొనసాగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వీరు పోటీచేస్తారా, కొత్త అభ్యర్థులకు ఇస్తారా అన్న విషయంపై కొంత ఉత్కంఠ నెలకొంది. నంద్యాల్లో మాజీ మంత్రి ఫరూక్, లేదా తనయుడు ఎన్ఎండి ఫిరోజ్ ఒక్కసారి ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. నందికోట్కూరు నియోజకవర్గంలో వెంకటస్వామిని కాదని సోషల్ మీడియాలో చురుగ్గా ఉన్న మరోక వ్యక్తిని రంగంలో దించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏది ఏమైనప్పటికి పోటీ రసదందకాయంలో పడింది. అభ్యర్థుల ఖరారుతో 10 నెలల ముందుగా ప్రచారం చేసుకునే అవకాశం దొరికిందని భావిస్తున్నారు.

## క్రైస్తవ విశ్వాసమునకు పునాది.. పునరుత్థానము..!

**తరువాయి..** స్త్రీలు తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసుకొని యేసు దేహం ఉంచబడిన సమాధి వద్దకు వెళ్లారు. అయితే సమాధి ముందర రాయి దొర్లింపబడి ఉండుట చూసి లోపలికి వెళ్లి చూడగా అక్కడ ప్రభువైన యేసుదేహం వారికి కనిపించలేదు. దీంతో ఆందోళన చెందుతూ అక్కడే ఆ మహిళలు నిలిచి ఉండగా అంతలోనే ప్రకాశవంతమైన వస్త్రములు ధరించిన ఇద్దరు మనుషులు వారి వద్దకు రావడంతో ఆ స్త్రీలు భయపడి తమ ముఖాలను నేల మోపారు. "సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదుకుచున్నారు. ఆయన ఇక్కడ లేడు సమాధి నుండి లేచి ఉన్నాడు. మరణంపై విజయం సాధించాడు" అని చెప్పారు. అంతేకాక ఆయన బ్రతికున్న సమయంలో "పాపిష్టులైన మనషుల చేతికి దేవుని కుమారుడు అప్పగింపబడి, సిలువ వేయబడి, మూడవ దినమున లేవ వలసి"ఉన్నదని మీతో చెప్పిన మాట జ్ఞాపకం చేసుకోమని ప్రకాశమైన ఆ ఇద్దరు వ్యక్తులు పలికారు. దీంతో ఆ స్త్రీలు అత్యానంద భరితులై తిరిగి వెళ్లి జరిగిన సంఘటనను యేసుక్రీస్తు శిష్యులైన 11మందికి చెప్పారు. అయితే ఆ స్త్రీల మాటలు వారికి వెర్రితనంగా కనిపించాయి. కానీ యేసుకు అత్యంత ప్రియ శిష్యుడైన పేతురు పరుగెత్తుకుంటూ వెళ్లి సమాధిలోకి తొంగి చూడగా అక్కడ బట్టలు మాత్రమే కనిపించాయి. వెంటనే తిరిగి వచ్చి తాను చూసిన సమాధి సంగతులను తోటి శిష్యులకు చెప్పుతుండగా మరణం నుండి లేచిన యేసు వారి మద్యలో నిలువబడి "మీకు సమాధానం కలుగును గాక"" అని వారితో పలికాడు. అందుకు వారు భయాభ్రాంతులై భూతం తమకు కనపడేనని తలంచారు. అందుకు ఆయన "మీరెందుకు కలవర పడుతున్నారు. మీ హృదయంలలో సందేహం పుట్టనేల నేనే యేసును అనుటకు నా చేతులను, పాదములను చూడండి"" అని చెప్పాడు. అయితే శిష్యులు సందేహంతో ఇంకా నమ్మక ఆశ్చర్యపడుతుండగా నాకు ఉన్నట్టుగా మీరు చూస్తున్న ఎముకలు, మాంసం భూతాలకు ఉండవని చెప్పుతూ తన చేతులను, పాదాలను వారికి చూపారు. అలాగే మీ వద్ద ఏమైనా ఆహారం ఉందా అని అడిగి వారు కాల్చి ఇచ్చిన చేప ముక్కలను తీసుకుని వారి ఎదుట భుజించాడు. లేఖనముల (ప్రవచనాలు) ప్రకారం క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేస్తాడని, ప్రపంచంలో ఆయన పేరిట మారు మనసు, పాపాక్షమాపణలు ప్రకటింపబడుతుందని వ్రాయబడిన దానికి మీరే సాక్షులు అని చెబుతూ చేతులెత్తి ఆశీర్వాదించాడు. వారిని బేతానియా వరకు తీసుకెళుతుండగా అక్కడి నుండి ప్రత్యేకింపబడి పరలోకంనకు ఆరోహణుడయ్యాడు. ఈ ఆనందంతోనే శిష్యులు యెరూషాలేముకు తిరిగి వెళ్లి దేవున్ని ధ్యానించిన విధంగానే నేడు ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులందరు ఆనందంతో పరలోకానికి వెళ్లిన క్రీస్తును ధ్యానించడమే ఈస్టర్.. ముఖ్యంగా తెల్లవారుజామునే సమాదుల వద్దకు వెళ్లి అక్కడ సమాధులపై కొవ్వొత్తులను ఉంచి ప్రార్థనలు చేస్తారు.. అనంతరం మధ్యాహ్నం చర్చిలలో గొప్ప ప్రార్థనలు చేసి ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ యేసు తిరిగి లేచిన సంతోషంతో శుభాకాంక్షలు తెలుపుకుంటారు..

## నల్లారితో కాంగ్రెస్ పార్టీకి పట్టిన దరిద్రము పోయింది

**- బనగానపల్లె కాంగ్రెస్‌ఇంచార్జి**

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి పట్టిన దరిద్రము నల్లారి కిరణ్‌కుమారురెడ్డితో వదలి పోయిందని బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాలుయాదవ్ అన్నారు.శనివారము రాత్రి 8.30నిమిషాలకు ఆయన కోవెలకుంట్లలో విలేకర్లతో మాట్లాడుతూ కా ంగ్రెస్ పార్టీ కిరణ్‌కు తల్లి లాంటిదని అలాంటి తల్లి పాలు తాగి కాలితో తన్నినట్టు ఉందని కిరణ్‌మాలు చెబుతున్నాయని అరోపించారు. అలాగే కాంగ్రెష్ పార్టీ సముద్రము లాంటిదని బిజెపి దరిద్రమైన పార్టీ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటిని గాలికి వదిలిన పార్టీ అన్నారు. ముఖ్యంగా కిరన్‌కుమారురెడ్డి బిజెపిలో ఎలా చేరాడో అయనకే అర్థము కాలేదని అన్నారు. శాసన సభ్యున్ని చేసి స్పీకరు కూడ చేశారు అటు తర్వాత ఎంతో మంది మేదావులు సీనియర్లు ఉన్నాయని పిలిచి మరీ అయనకు సియం కుర్చిలో కూర్చోబెట్టారని చెప్పారు.అ సమయంలో ప్రత్యేక తెలంగాణాకు తల అడిచిన నీచమైన వ్యక్తి కిరణ్‌అన్నారు.న అస్తులు కాపాడుకోవడాఇకి బిజెపిలో చేరావని అరోపించారు. నీ కోసం కాంగ్రెష్ పార్టీ వెన్నుదున్నుగా నిలిచే వైయస్ కుటుంబానికి కూడ పోగొట్టుని కుర్చి ఇస్తే నేడు కష్ట కాలంలో హ్యాదు ఇచ్చి కలం జెండా నీడకు పోయావు. సరే పోయినవాడివి ఊరకే ఉండాలి కదా తల్లి లాంటి కాంగ్రెస్‌ను విమర్శించడు ఎంత వరకు సమంజసమన్నారు. బిజెపి రాబోవు కాలంలో మునిగిపోయే పార్టీ రాబోవు కాలంలె రాహుల్‌గాంది ప్రదాని అవుతారని జోష్యము చెప్పారు.



## ప్రతి నోట సంక్షేమం మాట

**తుగ్గలి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** జగనన్న ప్రభుత్వంలో ప్రతి నోటా అభివృద్ధి,సంక్షేమ ఫలాల మాట వినిపిస్తోందని ఆ పార్టీ మండల అధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని జి ఎర్రగుడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కారం కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించి జగనన్న పరిపాలనపై సంతృప్తిగా ఉన్నారని మరోసారి జగన్‌ను సిఎంగా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి,వైసిపి నాయకులు,సచివాలయ ఉద్యోగులు,గృహసారథులు,కార్యకర్తలు,వాలంటరీలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

**- రూ.2లక్షల ఆస్తినష్టం**

**హొళగుంద,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్దమైన సంఘటన మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. గ్రామానికి చెందిన బారికి పంపాపతి,బారికి రవీంద్రలు లింగంపల్లి రోడ్డు గడ్డివాములు వేసుకున్నారు. అయితే ప్రమాదవశాత్తు గడ్డివాములు కాలి బూడిద కావడంతో రూ.2లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు భాదితులు తెలిపారు. స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చినా జరగాల్సి న నష్టం జరిగి గడ్డివాములు కాలి బూడిదై,రెండు వృషబాలు గాయాలపాలైనట్లు భాదితులు తెలిపారు. మంటల్లో చిక్కుకున్న వృషబాలను స్థానికులు గమనించి బయటకు తీసుకురావడంతో వృషబాలు స్వల్పగాయాలతో బయటపడ్డాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. భాదితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



## వందవాగిలిలో మా నమ్మకం నువ్వే జగనన్న

**ఆలూరు రూరల్,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జననన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు శనివారం ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో జరిగింది. సొసైటీ చైర్మన్ మల్లికార్జున,వైసిపి యువ నాయకుడు తిమ్మప్పలు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించి స్టిక్కర్లను డోర్‌కు అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు. సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 90శాతం అమలు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. అనంతరం లబ్దిదారుల సెల్ నుండి 8296082960నంబర్‌కి ఫోన్ చేసి సమాచారాన్ని లబ్దిదారులకు వినిపించారు. 2024ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరు జగనన్నకు అండగా నిలవాలని వారు కోరారు.

## ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**కల్లూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పెద్ద పీట వేసిందని 29వ వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాని న్న నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి జగనన్న మా నమ్మకం స్టిక్కర్‌ను అతికించారు. కార్యక్రమంలో నాయకులు తిరుమలేష్‌గౌడ్, ఉశేన్ ఆలం, భూపాల్‌రెడ్డి, పిడి బాషా, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ఇది సంక్షేమ ప్రభుత్వం..చేసిందే చెబుతాం..

**- మామిళ్లకుంటలో మా నమ్మకం నువ్వే జగనన్న**

**తుగ్గలి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాల వల్ల ప్రజలకు చేకూరిన లబ్దిని తెలియజేయడమే జగనన్నే మా భవిష్యత్తు-నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వైసిపి నాయకులు తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి,సచివాలయ కన్వీనర్ సత్యప్పలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మామిళ్లకుంట గ్రామంలో రెండోరోజు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటరీలు,గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు గత టిడిపి ప్రభుత్వంలో ఏమి లబ్దిని అడిగి తెలుసుకున్నారు. అలాగే సిఎం జగన్ ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న నిర్విరామ కృషిని వారు పొందిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ అర్హతే ప్రమాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా నవరత్నాలులాంటి సంక్షేమ పథకాల ద్వారా పేదప్రజల ఖాతాల్లోకి రూ.2లక్షల కోట్లను జమచేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్నే మా నమ్మకం అని సాక్ష్యాత్తు ప్రజలే గర్వంగా చెబుతున్నారన్నారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలందరు ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పురుషోత్తం,దేవరాజు, వైసిపి నాయకులు హరిచంద్ర,చిన్న వెంకటరాముడు,గ్రామ వాలంటరీలు వాసు,భీమేష్ తదితరులున్నారు.

## 1998 డిఎస్సీ అభ్యర్థుల కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

**నంద్యాల విద్య, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** 1998 డిఎస్సీ అభ్యర్థులకు ఎట్టకేలకు మోక్షం లబించింది. వీరిని మినిమం టైం స్కేల్ కింద నియామకం చేస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 10 వతేది నుంచి కౌన్సిలింగ్ ఏర్పాట్లు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 10వ తేదిన సెలెక్టు అయిన విద్యార్థుల ప్రొవిజనల్ లిస్టును విద్యాశాఖ కారా ్యలయంలో ఏరా ్పటుచేస్తారు. 11వ తేదిన విద్యార్థులకు సమాచారం అందిస్తారు. 12, 13 తేదిల్లో ఆ అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలలకు కేటాయిస్తారు. 14వ తేది అభ్యర్థుల నియామకం పూర్తి అయినట్లు రాష్ట్ర విద్యాశాఖ కమిషనరుకు రిపోర్టు సమర్పించాలి. జిల్లాలో సుమారుగా 500 మంది అభ్యర్థులు ఈనియామకం కోసం ఎదురుచుస్తున్నారు. 35 సంవత ్సరాలుగా ఈ ఉద్యోగాల కోసం చేకోర పక్షులుగా ఎదురుచుస్తున్న వీరికి జగనన్న ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచిపరిణామని అభ్యర్థులు పేర్కొంటున్నారు.

## ఉప్పలపాడు గ్రామాభివృద్ధికి కృషి చేస్తా - చల్లా విఘ్నేశ్వరరెడ్డి

**అవుకు,ఏప్రిల్8,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో శనివారం చల్లా విఘ్నేశ్వరరెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన బోరును స్విచ్‌వేసి ప్రారంభించడం జరిగింది.ఉప్పలపాడు గ్రామంలోని కోట వీధిలో గత కొన్ని సంవత్సరాల నుండి తాగునీరు సరిగా లభించక బాధపడుతుండేవారు.ఈ విషయం తెలుసుకున్న చల్లా విఘ్నేశ్వరరెడ్డి తన సొంత నిధులతో బోరును ఏర్పాటుచేసి దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ బోరును చల్లా సూర్య ప్రకాష్‌రెడ్డి సమక్షంలో ప్రారంభించడం జరిగింది.చల్లా విఘ్నేశ్వరరెడ్డికి ఉప్పలపాడు గ్రామ వైసీపీ నాయకులు,గ్రామపెద్దలు,ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం చల్లా విఘ్నేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రూ.9లక్షలతో బోరును,పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.త్వరలోనే ఉప్పలపాడు గ్రామంలో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తానని ఆయన తెలియజేశారు.ఉప్పలపాడు గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాల నుంచి తాగునీరు కొరతతో బాధపడుతుండేవారని ఇప్పుడు ఆ సమస్యను పరిష్కరించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.చల్లా సూర్య ప్రకాష్‌రెడ్డి,వైసీపీ నాయకులు,గ్రామపెద్దలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## శిరివెళ్లలో టీచర్ ఇంట్లో చోరీ

**-8 తులాల బంగారు, రూ.30 వేల నగదు అపహరణ**

**నంద్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని శిరివెళ్ళ మండలకేంద్రమైన ఒక టీచర్ గౌస్‌బి ఇంట్లో బాకీ చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. మండల కేంద్రమైన శిరివెళ్లలో కెనరా బ్యాంకు వెనుకభాగాన గల ఉశేన్ నగర్‌లో శనివారం ఉదయం పట్టపగలు చోరీచేశారు. ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి 8 తులాల బంగారు, రూ.30 వేల నగదు దోచుకెళ్లినట్లు బాధితురాలు టీచర్ గౌస్‌బీ తెలిపారు. యర్రగుంట్ల ఎంపీపీ ఉర్దుపాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న గౌస్‌బీ ఉదయం ఇంటికి తాళం వేసి పాఠశాలలకు వెళ్లారు. రెండవ శనివారం అయినప్పటికి పాఠశాల పనిదినంగా ప్రభుత్వం ప్రకటించి పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఇంటిదగ్గర తాళం పగలగొట్ట ి ఉండడం చూసి అశ్చర్యపోయారు. ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో వస్తువులన్ని చల్లాచెదురుగా పడివున్నాయి. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు, పోలీసులు జిల్లా నుంచి క్లూస్‌టీమ్‌ను రప్పించారు. చోరీ జరిగిన ఇంటిలోపల బయట పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి వేలిముద్రలను సేకరిస్తున్నారు. దొంగలను త్వరలో పట్టుకుంటామని సిఐ చంద్రబాబునాయుడు తెలిపారు.

## ముస్లింలను ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెరూరల్,ఏప్రిల్8,ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేస్తున్న బనగానపల్లె పట్టణంలోని ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందును బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఇవ్వనున్నారు.ఈ మేరకు శనివారం పట్టణంలోని అన్ని మసీదులకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్వయంగా వెళ్లి అక్కడ ఉన్న మౌజన్,పేష్మాలకు నూతన దుస్తులను పంపిణీ చేసి తాము ఇవ్వనున్న ఇఫ్తార్ విందును స్వీకరించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం సోదరులు శుభప్రదమైన పవిత్రమాసం రంజాన్‌లో ఉపవాస దీక్షలు పాటిస్తూ సహనం,సమయస్ఫూర్తి,ఆదరణ,ఆచరణలో అందరికి రంజాన్ యొక్క ఔనత్యాన్ని,లేనివారికి ఆకలి బాధ ఎలా ఉంటుందో ప్రతిఒక్కరికి తెలియజేసే విధంగా ఆనాడు మహమ్మద్ ప్రవక్త(స.అ)గారు మార్గనిర్దేశం చేశారన్నారు.ఈనాటికి కూడా వారి మాటలు శిరోధార్యం కనుక ప్రపంచానికి చాటిచెప్పిన ఆదర్శమూర్తి,మార్గదర్శి ఈ పుణ్యప్రదమైన నెలలో తన వంతు సహాయంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు వారి వారి ప్రార్థన మందిరాలల్లో(మసీదులు) ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విందును ప్రతిఒక్క ముస్లిం సోదరుడు తప్పకుండా స్వీకరించాలని ఆయన కోరారు.అదే విధంగా ఈ పుణ్యకార్యంలో తాను భాగస్వామై అల్లాను ప్రార్థిస్తూ ఎల్లవేళలా ముస్లిం మైనార్టీ సోదరులు అభివృద్ధి చెందాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,పట్టణ టీడీపీ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,వార్డుమెంబర్లు టిప్‌టాప్ కలాం,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,జహీర్,టీడీపీ యువనాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుక్కెడు నీటి కష్టాలు తీరడం లేదు....

**- భవిష్యత్తు నమ్మకాలపై ఆర్భాటాలు ఎందుకు-జనసేన**

**గోనెగండ్ల ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వేసవి ముంచుకొస్తున్న కొద్దీ నీటి కష్టాలు రోజు రోజుకు పెరుగుతుంటే ప్రజలు పడుతున్న నీటి కష్టాలను పరిష్కరించేది మరిచిపోయి మా నమ్మకం మా భావిష్యత్తు అంటూ పోస్టర్లు అంటించడం హాస్యాస్పదంగా వుందని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా పేర్కొన్నారు.డిగ్రీలు చేతపట్టుకొని ఉద్యోగాలు లేవనే నమ్మకం నిరుద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడో కల్పించిందని తెలిపారు.రెక్కల కష్టాన్ని నమ్ముకొని ఉన్నత చదువులను చదివించిన తల్లిదండ్రులకు అండగా వుండి భావిష్యత్తు ఇవ్వలేని పట్టభద్రులు ఎందరో ఇప్పటికి పెద్దల కష్టంపైనే ఆధారపడి జీవిస్తుంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రం ఎవరికి నమ్మకం కలిగిస్తోందో ఎవరి తలరాతలు మార్చివేసి బంగారు భవిష్యత్తు వేస్తుందో అర్థం కావడం లేదన్నారు.పోస్టర్ల పేరుతో ప్రచార ఆర్భాటాలు చేసే ముందు ఒక్కసారి ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరం చేసేలా కృషిచేయాలన్నారు.అప్పుడే నాయకులపై ప్రజలకు నిజమైన నమ్మకం కలిగి రాబోయే ఎన్నికల్లో ప్రజలే మంచి భవిష్యత్తు ఇస్తారన్నారు.ఎన్నో ఏళ్లుగా ప్రజలను నీటి కష్టాలు పట్టిపీడిస్తుందని చివరికి నీటి విషయంలో కూడా రాజకీయాలు చేయడం దారుణం అన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్

**బనగానపల్లె,ఏప్రిల్8,ప్రభాతవార్త:** జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో సచివాలయ కన్వీనర్ నీలి శ్రీనివాసులు,గరుడ ప్రసాద్‌ల అధ్యక్షతన శనివారం నిర్వహించారు.అదే విధంగా మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లను ఆవిష్కరించడం జరిగింది.అలాగే కొండపేటలోని ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ,టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులను వివరిస్తూ ఐదు ప్రశ్నలతో కూడిన బుక్‌లెట్ నందు ప్రతి ఇంటి దగ్గర వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రశ్నలకు ప్రజలతో అవును అనే విధంగా జవాబు చెప్పి ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్ అంటించి గృహసారథులు,సచివాలయ కన్వీనర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు నీలి శ్రీనివాసులు,గరుడ ప్రసాద్,వలంటీర్ మల్లేశ్వరి,గృహసారథులు మహమ్మద్,రజిని,తీర్థంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు

**మద్దికెర,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని ఎస్‌సి కాలనీ నందు శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వైసిపి అధిష్ఠానం ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ కన్వీనర్లు,గృహసారథులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఇప్పటివరకు ఆ కుటుంబానికి ఏ ప్రభుత్వ పథకాలు లభించాయి ప్రభుత్వం నుంచి ఇంకా చేయవలసిన పనులు ఏమైనా ఉన్నాయా..అని అడగడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలనే జగన్ లక్ష్యంతోనే ప్రతి కుటుంబానికి పథకాలు అందుతున్నాయని ఇంటింటికి వెళ్లి తెలియజేయడం జరిగింది. అలాగే 8296082960కి ఫోన్‌కి మిస్డ్‌కాల్ ఇచ్చి మద్దతు సందేహం తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంధం చంద్ర,బత్తిన హరి,రాజేంద్ర,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా ఎద్దుల రాతిదూలం పోటీలు

**ఆలూరు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ బెళ్లిగుండు ఆంజనేయస్వామి రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఎద్దుల రాతిదూలం పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీల్లో తుంబళబీడు గ్రామానికి చెందిన ముండాసం శేఖన్న ఎద్దులు మొదటి బహుమతి సాధించగా శనివారం ఉదయం బెళ్ళిగుండు ఆంజనేయస్వామి దేవస్థాన కమిటీ రూ.10,116లు,రెండో స్థానంలో నిలిచిన నాగార్జున ఎద్దులకు తుంబళబీడు గ్రామ సర్పంచ్ సోమలింగమ్మ రూ.5,116లు అందించారు. అలాగే ఎద్దుల గిరకబండి పోటీలు కూడా హోరాహోరీగా సాగాయి. ఈ పోటీల్లో పల్లకొండ శ్రీనివాసులు ఎద్దులు మొదటి బహుమతి రూ.10,116లు,దేవాలయ కమిటీ సభ్యులు అందించారు. రెండో స్థానంలో నిలిచిన క్షేత్రగుడి కొండయ్య ఎద్దులు రూ.5,116లు మేస్త్రి మల్లికార్జున,మూడో బహుమతి నెరణికి ఈరన్న ఎద్దులు రూ.3,116లను కాంట్రాక్టర్ హంపయ్యలు అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి,జె మల్లికార్జున,రఘునాథ్‌రెడ్డి,సిద్దలింగయ్య స్వామి, లోకన్నగౌడ్,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,ఎం మల్లికార్జున పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలం

**ఆదోని రూరల్,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** ప్రజాసమస్యలు పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనసేన మండల నాయకులు యం తాహెర్‌వలి, పులిరాజులు అన్నారు. జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని కపటి గ్రామంలో ప్రజలతో కలిసి వారి సమస్యలను,గ్రామ సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు వారానికి ఒకరోజు సరఫరా అవుతున్నాయని గ్రామస్తులు తెలియజేశారన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం అవుతుందని ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పడం జరిగిందని మరి ఎక్కడ కూడా అలాంటి పని ఇప్పటివరకు కపటి గ్రామంలో ప్రారంభం కాలేదన్నారు. నాలుగేళ్ల నుండి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి నుండి గ్రామ సర్పంచ్ వరకు అందరికి అన్నిరకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని మరి కపటి గ్రామంలో ఇందుకు విరుద్దంగా కక్షపూరితంగా నిజమైనటువంటి లబ్దిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వకుండ తమ కార్యకర్తలకు తమవెంట ఉన్న వారికి మాత్రమే ఇంటి స్థలాలు ఇచ్చినట్లు ప్రజలు జనసేన బృందానికి వివరించారు. 2024ఎన్నికల్లో జనసేనను ప్రజలు ఆదరిస్తే జనసైనికులందరు ప్రజలకు సేవకులుగా మారుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆదోని జనసేన ఇంచార్జ్ మల్లప్పను ప్రజలు ఆశీర్వదించాలన్నారు.జనసైనికులు గోవిందు, అజయ్,తిమ్మప్ప, తాయన్న,కపటి గ్రామ జనసైనికులు సురేంద్ర,కృష్ణారెడ్డి,అనిల్, ఆదమ్, శాంతరాజు, చిట్టిబాబు,రాజకుమార్, తిమ్మప్ప, జ్ఞానమూర్తి,రాజు,ప్రవీణ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 1998 డిఎస్సీ అభ్యర్థుల కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

**-ఈనెల 10వ తేదిన డిఎస్సీ లిస్టు ఏర్పాటు**

**నంద్యాల విద్య, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** 1998 డిఎస్సీ అభ్యర్థులకు ఎట్టకేలకు మోక్షం లబించింది. వీరిని మినిమం టైం స్కేల్ కింద నియామకం చేస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 10 వతేది నుంచి కౌన్సిలింగ్ ఏర్పాట్లు నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 10వ తేదిన సెలెక్టు అయిన విద్యార్థుల ప్రొవిజనల్ లిస్టును విద్యాశాఖ కారా ్యలయంలో ఏరా ్పటుచేస్తారు. 11వ తేదిన విద్యార్థులకు సమాచారం అందిస్తారు. 12, 13 తేదిల్లో ఆ అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలలకు కేటాయిస్తారు. 14వ తేది అభ్యర్థుల నియామకం పూర్తి అయినట్లు రాష్ట్ర విద్యాశాఖ కమిషనరుకు రిపోర్టు సమర్పించాలి. జిల్లాలో సుమారుగా 500 మంది అభ్యర్థులు ఈనియామకం కోసం ఎదురుచుస్తున్నారు. 35 సంవత ్సరాలుగా ఈ ఉద్యోగాల కోసం చేకోర పక్షులుగా ఎదురుచుస్తున్న వీరికి జగనన్న ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచిపరిణామని అభ్యర్థులు పేర్కొంటున్నారు.

## సాయిబన్న తాత ఉరుసు సందర్బంగా పారిశుద్ధ్య పనులు

**హొళగుంద,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో వెలసిన సద్గురు మేలిమరే సాయిబన్న తాత ఉరుసు ఉత్సవాల సందర్భంగా శనివారం దర్గా పరిసర ప్రాంతాల్లో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో గత రెండ్రోజుల నుండి పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ హొళగుంద గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్దఎత్తున దర్గాకు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారన్నారు. అలాగే భగీరథి తీరంలో కొలువుదీరిన సద్గురు మేలిమరే సాయిబన్న తాత ఉరుసు ఉత్సవాలు ప్రారంభం కావడంతో ఎక్కడా పారిశుద్ధ్యలోపం తలెత్తకుండ ముందస్తు జాగ్రత్తగా శానిటైజింగ్, బ్లీచింగ్ పౌడర్,రోడ్డుపై నీరు చల్లించడం జరిగిందన్నారు. అలాగే ఉరుసు ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.దర్గా పక్కనే కాలువ ఉండడంతో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,ఎస్ఐ అబ్దుల్ జహీర్‌లు సూచించారు. నేడు ఆదివారం ఉరుసు,సోమవారం జియారత్ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మంచదమనే(దేవుని ఇళ్ల)గా పిలిచే పూజారుల ఇంటి నుండి వచ్చే గంధానికి ఉరుసులో ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందన్నారు. గంధం తీసుకొచ్చే సమయంలో భక్తులు ప్రదర్శించే కర్రసాము,బల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## తెర్నేకల్‌లో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్..

**దేవనకొండ,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జననన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో నిర్వహించారు. సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్,ఎంపిపి భర్త లుముంబ, ఉప సర్పంచ్ భర్త బెల్ ఈరన్న,ఎంపిటిసి-1 నామాల శ్రీనివాసులు,సచివాలయ కన్వీనర్లు వాల్మీకి రాఘవేంద్ర,చాప ఈరన్న,వైసిపి కార్యకర్తలు,అభిమానులు ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి గత ప్రభుత్వం చేసిన తప్పులను ప్రజలకు తెలిపారు. సంక్షేమ పథకాల గురించి వారికి వివరిస్తూ లబ్దిదారుల దగ్గర నుంచి సలహాలు,సూచనలు తీసుకుంటూ వారి సమస్యలు వింటూ ముందుకు కదులుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత ్వం అందించే సంక్షేమ పథకాలు అందించి వారికి అండగా నిలిచిందన్నారు. అలాగే జగనన్నకి అందరు మద్దతుగా ఉండాలని ప్రజలను కోరుతూ వారి అనుమతితో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లు ఇంటి డోర్‌కు అతికించి లబ్దిదారుల సెల్‌ఫోన్ నుండి 8296082962కి ఫోన్ చేసి సమాచారాన్ని లబ్దిదారులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బెన్న వెంకటరాముడు,కురువ మల్లేష్,నాగన్న, యేసేపు, ఫీల్డ్ అసిస్టెంట్ వాల్మీకి మధు,మాల పెద్దయ్య,గంగన్న,వాల్మీకి నాగరాజు,వైసిపి యువ నాయకులు పులినరేష్,వాలంటరీలు మాలిక్ భాష,మల్లికార్జున ఆచారి,నరసింహులు,కరిష్మ,సరోజ,సుగుణమ్మ,లక్ష్మీదేవి,గృహసారథులు మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండ జాగ్రత్తలు పాటించాలి

**హొళగుంద,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలు వడదెబ్బ తగలకుండ తగు జాగ్రత్తలు పాటించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కన్నయ్య, సురేష్,గుర్రప్పలు అన్నారు. శనివారం మండల పరిధిలోని సులువాయి గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు అధికంగా ఉంటాయని కొద్దిరోజుల నుండి ఉష్ణాగ్రతలు పెరిగాయని కావున కూలీలు ఉదయం 11గంటల లోపు పనులు ముగించుకుని ఇంటికి వెళ్లాలన్నారు. ఎండలో అధికంగా తిరగడం వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని,మద్యం,మాసం,రంగు పానియాలు తీసుకోవడం,గుట్కాలు నమలడం వంటివి చేసేవారికి,పొలాల్లో పనిచేసే వారికి ఎక్కువగా వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా వృద్దులు, చిన్నపిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. మజ్జిగ పంపిణీ చేయడంతో ఉపాధి కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతు,మంజు,శంకర్ తదితరులు పాల్గొనా న్నరు.

## నారా లోకేష్ పాదయాత్రకు నీరాజనం పడుతున్న ప్రజలు

**ఆదోని రూరల్,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు రాష్ట్ర ప్రజలు నీరాజనం పడుతున్నారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు అన్నారు. నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రలో శనివారం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు నారా లోకేష్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొనా న్నరు. ఈ నెల కర్నూలు జిల్లాలో పాదయాత్ర మొదలు కానుండగా పెద్దఎత్తున పాల్గొని కనీవినీ ఎరుగని రీతిలో యువగళం విజయవంతం చేయాలని జిల్లా ప్రజలను కోరారు. వైకాపా రాక్షస పాలనను అంతం చేయాలని రామాంజనేయులు కోరారు.

3 page 9_3 page 9.qxd 08-04-2023 PM 11:17 Page 1



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరు సంతృప్తికరం

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణయ్య సందర్శించారు. మద్యాహ్నం 12.30 గంటలకు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన రికార్డులను పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. రెండవ శనివారం సెలవు దినమైనప్పటికి ఆరోగ్యకేంద్రంలో పూర్తి స్థాయి సిబ్బంది అందరూ యూనిఫామ్‌తో ఉండడం చూసిన ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో ప్రజా ఆరోగ్యంపై చేవదుతున్న కార్యక్రమాలపై ఆయన ఆరా తీశారు. ముందుగా ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రం-3 తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో గర్భవతులకు ఇచ్చే ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల స్టాక్ వివరాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు పెడుతున్న (భోజనం)పౌష్టికాహారాన్ని రుచి చూసిన ఆయన సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భతులకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేయడం లేదని ఫిర్యాదులు రావడంతో తాము అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐరన్ మాత్రలు పంపిణీ సక్రమంగానే జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు కొరత లేదన్నారు. ప్రసూతి రక్తహీనత, ఇనుము లోపం ప్రమాదాన్ని తగ్గించడానికి, ప్రసవానికి ముందు సంరక్షణలో భాగంగా ఐరన్ పోలిక్ మాత్రలను గర్భవతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎండలు తీవ్రమవుతున్న నేపత్యంలో అత్యవసరాలైతేనే ప్రజల ఇంటి నుండి



బయటి రావాలని కోరారు. వడదెబ్బపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మలేరియా, డెంగ్యూ వ్యాదులపై యాక్షన్ ప్లాన్ సిద్దం చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రతి మంగళవారం డెంగ్యూ, మలేరియా, డ్రైడేఫ్రైడే, పారిశుద్య కార్యాక్రమాలపై సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మార్చి నెలలో రెండు డెంగ్యూ కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రతి రోజు 200 కోవిడ్ పరీక్షలు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వాహబ్, హెల్త్‌సూపర్‌వైజర్ విజయ లక్ష్మమ్మ,స్టాఫ్ నర్సు లు పుష్ప, షారూన్, సరిత, ఫార్మసిస్ట్ పార్వతి, ల్యాబ్ టెక్నీషియన్ చెంచయ్య,షాహిదా తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పా ృపిలి ఏప్రిల్8(ప్రభాతవార్త):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి కోరారు. పట్టణంలోని తొమ్మిదవ వార్డులో శనివారం జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాల ప్రయోజనాలను వాలంటర్ల ద్వార లబ్దిదారులు ఇంటి వద్దకే వెళ్ళి అందిస్తున్న ఘనత వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కోసం పని చేస్తున్న వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో వైకాపాను అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. అర్హత కలిగి ఉండి సంక్షేమ పథకాలను అందని వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలను అందించే బాద్యత గృహ సారధులపై ఉందన్నారు. మండలంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, వ్యవసాయ సలహమండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, పోతుదోడ్డి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, నేరేడుచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, బోరా సంజీవరెడ్డి, వాలంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితా కుటంబాన్ని పరామర్శించిన చెన్నబసప్ప

**– రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేత**

**కౌతాళం, ఏప్రిల్08, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో టీడీపీ కార్యకర్త వడ్డే తాయన్న గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప శనివారం బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఏ కష్టం వచ్చినా అన్నివిధాలా పార్టీ ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి కార్యకర్తకు నా తరపున సాయం అందుతుందని చెప్పారు. ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంజునాథ్, రాజబాబు, జాఫర్, వడ్డే నరసప్ప, రామకృష్ణ, బోయ మల్లేష్, వినోద్, వీరన్న, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్యశిబిరం

**– పేద ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం**
**– అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్త**

**ఆదోనిలీగల్, ఏప్రిల్08, ప్రభాతవార్త ;** పేద ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యమని ఆర్యవైశ్య సంఘం (అవోపా) అధ్యక్షులు వంకదార శ్రీనాథ్‌గుప్త, సెక్రటరీ మిర్యాల శ్రీధర్‌లు అన్నారు. శనివారం శ్రీవాసవీ కళ్యాణ మండపంలో అవోపా ఆఫీసియల్స్, ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో కర్నూలు విశ్వభారతి సౌజన్యంతో పేద ప్రజలకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మంది రోగులకు వైద్యం అందించారు. గుండె చికిత్స, కన్ను, ఇతర జబ్బులకు చికిత్సలు నిర్వహించారు. ఆపరేషన్‌లు అవసరమైన వారిని కర్నూలు విశ్వభారతి ఆస్పత్రికి తరలించారు. అనంతరం అవోపా సంఘం, మహిళావిభాగం వారు ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో అధ్యక్షులుగా వంకదారు శ్రీనాథ్‌గుప్త, సెక్రటరీగా మిర్యాల శ్రీధర్, ట్రెజరర్‌గా కురువళ్లి రాఘవేంద్ర, మహిళా విభాగం అధ్యక్షురాలుగా సంగీత, సెక్రటరీ వి.మమత, ట్రెజరర్‌గా హిమబిందు, ఎన్నికయ్యారు. ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు రాంబాబు, నిర్మల, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యల్.నగరంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

**వెల్దుర్తి,ఏప్రిల్8,ప్రభాతవార్త :** మండలంలోని యల్.నగరం గ్రామంలో సచివాలయం,గృహసారథుల మండల కన్వీనర్ సమీర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు,గృహసారథులతో కలిసి గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ ఈ నాలుగేళ్లలో ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాలను గురించి వివరించారు.గత ప్రభుత్వంలో ఏ విధంగా కష్టపడ్డారో వివరించారు.నేడు ప్రతి పథకాన్ని నేరుగా లబ్దిదారులకే అందిస్తున్నామన్నారు.జగనన్న సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.లబ్దిదారులతో ఆయన మాట్లాడుతూ వారికి ఈ ప్రభుత్వానికి,గత ప్రభుత్వానికి గల తేడాను తెలుసుకున్నారు.వారి అనుమతితో స్టికర్లు వారి ఇంటికి ,సెల్‌ఫోన్‌కు అతికించి మిస్ట్ కాల్ ఇప్పించారు.రాబోవు ఎన్నికల్లో జగనన్న ఆధ్వర్యంలో పత్తికొండ ఎమ్మెల్యేగా శ్రీదేవమ్మను గెలిపించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పాములపాడు,ఏప్రిల్7,ప్రభాతవార్త :** ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ ఆదేశాల మేరకు చేపడుతున్న జగనన్నె మాభవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రవడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య,కో-ఆప్టెడ్ మెంబరు ముర్తుజావలి,మండల వైకాపా నాయకులు వెంకటరమణారెడ్డి, చైడయ్య,బంగారం,రాములమ్మ కోరారు.శుక్రవారం పాములపాడులో జరిగిన కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు,గృహసారధులకు కిట్లు,కరత్రాలను అందచేశారు.వైకాపా నాయకులు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అందించిన పథకాల గురించి క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు.గతంలో టిడిపి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు,ప్రస్తుతం వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల విరాలను ప్రజలకు తెలియచేయాలని సచివాలయ కన్వీనర్లు,గృహసారధులకు సూచించారు వైకాపా నాయకులు పీరయ్య ,ముడియాల సుబ్బారెడ్డి,షేక్‌షావలి,రామస్వామి,గంటా రమేష్,ఇస్కాల మౌలాలి,మోహన్‌రెడ్డి, శివలింగం, ఓబుల్‌రెడ్డి, నరసింహులు,దర్గయ్య,మధు,శ్రీనివాసచారి,తిరుపతయ్య,సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## జగన్ అన్న ఉంటేనే ప్రజలందరికి సంక్షేమపథకాలు

**వెల్దుర్తి,ఏప్రిల్8,ప్రభాతవార్త :** ప్రజలు జగన్ అన్న ఉంటేనే సంక్షేమపథకాలు తమ దరికి చేరుతాయని భావిస్తున్నారని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైకాపా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, తేజేశ్వరరెడ్డి,పట్టణ కార్యదర్శి వెంకటనాయుడు,పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్,వైకాపా నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గల కాలనీలో,2వ వార్డులో ఇంటింటికి గృహసారథులు,సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లతో కలిసి వెళ్లి లబ్దిదారులతో మాట్లాడారు.మీకు గత ప్రభుత్వంలో ఏమైనా సంక్షేమపథకాలు వచ్చాయా లేదా నేడు ఈ ప్రభుత్వంలో వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు.లబ్దిదారులు రవిరెడ్డితో మాట్లాడుతూ తమ కుటుంబాలకు వైకాపా ప్రభుత ్వంలోనే సంక్షేమపథకాలు వచ్చాయన్నారు.తమ కాలనీకి రోడ్డు,వీధిదీపాలు,త్రాగునీటి పైపులైన్,కొళాయిలు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి,బొమ్మనరవిరెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు,తేజేశ్వరరెడ్డి,పట్టణ కార్యదర్శి వెంకటనాయుడు,పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్,వైకాపా నాయకులు అనిల్‌రెడ్డి,నాగిరెడ్డి,హాఫీజ్,న్యాయవాది షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## బురుజులలో ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటన

**మద్దికెర,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బురుజుల గ్రామంలో పాఠశాల విద్య శాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అకస్మాత్తుగా గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలను తనిఖీ చేశారు. నాడు-నేడు పనులు జగనన్న గోరుముద్ద వంటి ప్రభుత్వ పథకాలపై ఆరాతీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రంగస్వామి, ఉపాధ్యాయులు వున్నారు.

## రామాలయంలో సుందరకాండ మహాయజ్ఞం

**– 108 లీటర్ల పాలతో క్షీరాభిషేకం**

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని రామాలయంలో సుందరకాండ మహాయజ్ఞం మహోత్స వంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు. గత నాలుగు రోజులక్రితం నుంచి తులసి కదళిఫల అర్చన, మల్లెపూలతో విశేష అర్చన వంటి కార్యక్రమాలు నిర్విరామంగా జరిపారు. మన జీవన గమనంలో ఈతిబాధలు, గ్రహదోషాలు, కలతల నుండి ఉపశమనం ఈ మహాయజ్ఞంతో పోతాయని పేర్కొన్నారు. రామాలయంలో భగవత్‌సేవా సమాజ్ అధ్వర్యంలో లోక కళ్యాణం కోసం ఎన్నో విశేష దైవ కార్యక్రమాలు కోవలో సుందరకాండ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మధుసూదన్‌రావు, మాఘం గురుప్రసాద్, దేవరశెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. దీక్షలో సాయంకాలం అధ్యాత్మిక శోభాకార్యక్రమాలను నిర్వహిస ్తున్నారు. శనివారం ఆంజనేయస్వామికి యాగశాలలో విశేష సింధూర అర్చన, క్షీరాభిషేకం కార్యక్రమాలునిర్వహించారు.

## ఈనెల 14 వరకు సామాజిక వారోత్సవాలు

**కర్నూలు విద ్య, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ అవిర్భావ దినోత ్సవమైన ఈనెల 6 నుంచి 14వ తేది వరకు సామాజిక వారోత ్సవాలు జరుపుకోవాలని, కేంద్ర పార్టీ పిలుపు మేరకు అనాటి జనసంఘ్ పార్టీ (నేటి బిజెపి) పనిచేసిన జేష్ట కార్యకర్తలుగా ఉన్న నంద్యాల గోపాలకృష్ణయ్య, గుజరాతి నాగప్ప ఇరువురిని కర్నూలు నగర శాఖ భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో వీరి స్వగృహం నందు కర్నూలు అసెంబ్లీ కన్వీనర్ రంగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాళింగి నరసింహ వర్మ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా వీరు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పార్టీ కోసం పనిచేసిన సందర్భాలు, పనిచేసినటువంటి విధానాలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా విస్తరక్ గోపాలకృష్ణ స్వామి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షల్లో ఫీజుల వసూలను అరికట్టండి

**కర్నూలు విద ్య, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** నగరంలో వున్న సిబియస్‌ఈ ప్రైవేట్ పాఠశాల వారు విచ్చలవిడిగా ఫీజుల వసూలను అరికట్టాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్,యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఉదయ్, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి సురేష్ శనివారం పత్తికొండ పర్యటనలో వున ్న రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సి పల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సిబిఐఎస్‌ఈ ప్రైవేట్ పాఠశాలల వారు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని పెద్ద పెద్ద హోర్డింగ్‌లతో ప్రచారం నిర్వహిస్తు విద్యాహక్కు చట్టాన్ని తూట్లు పొడుస్తు ఎం ట్రెన్స్ టెస్టులు పెట్టి మరీ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఫీజులు కూడ లక్ష నుండి రూ.2 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా పాఠశాలలు నడుపుతున్నారు.కొన్ని పాఠశాలల వరు సిబియస్‌ఈ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఇలాంటి పాఠశాలలపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, ఇస్మాయిల్, రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** స్టార్ సొసైటి అధ్వర్యంలో నిర్వహించబడుతున్న నేతాజీ సుభాస్‌చంద్రబోష్ అవశ్య విద్యాలయంలో పర్యావరణంలో భాగంగా శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకులైన స్టార్ సొసైటి సెక్రెటరీ, ప్రసిడెంట్ సిబ్బంది సహకారంతో మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఎండ త్రీవత ఎక్కువగా ఉన్న కారణంగా వేసవికాలంలో మొక్కలు నాటితే చల్లగా ఉండడమే కాకుండా పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో స్టార్‌సొసైటి సిబ్బంది నాగలక్ష్మీ, లక్ష్మీదేవి, ఉశేన్‌బి, ఎన్ఐపి రాజు, ఓ సంపత్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 10వ తేదిన స్పందన కార్యక్రమం

**నంద్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ శనివారం తెలిపారు. కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ఉదయం 9.30 కార్యక్రమం ప్రారంభం అవుతుందని జిల్లా అధికారులందరు హాజరుకావాలని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ డివిజన్‌స్థాయిలో యధాతదంగా స్పందన కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకించి వాటికి సరైన పరిష్కారం చూపాలని ఆయన తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్తు..

**ఆస్పరి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :**మండల కేంద్రమైన ఆస్పరిలో,వివిధ గ్రామాలో జననన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జడ్పిటిసి దొరబాబు,ఎంపిపి సుంకర ఉమాదేవి,సచివాలయ కన్వినర్లు,గృహసారథులు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్‌లు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత ్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్దకు వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు కరపత్రాలను చదివి డోర్‌కు అతికించారు. ప్రజామద్దతు పుస్తకంలో ప్రశ్నా పత్రాలను ఇంటి యజమానులకు అందచేశారు. మొబైల్ స్టిక్కర్లను వారి అనుమతితో ఇంటికి, ఫోన్‌లకు అతికించారు. జగనన్న పాలనకు మిస్డ్‌కాల్ ద్వారా మద్దతు తెలపాలన్నారు. మీ సమస్యలు ఏవైనా ఉంటే 8296082960 తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ పెద్దయ్య,మాజీ మండల కన్వినర్ రామాంజనేయులు,సొసైటీ సిఈఓ అశోక్,సచివాలయ కన్వినర్ తిమ్మప్ప,ప్రకాష్,సోషల్ మీడియా కన్వినర్ దేవేంద్ర,విజయ్,వీరేష్, వర్మ,శ్రీరాములు,గఫూర్, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా మిషన్ వాత్సల్య

**ఆదోని,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** తల్లి లేదా తండ్రి లేని పిల్లలకు నరేంద్రమోడీ ఆద్వర్యంలో కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య ఎంతో భరోసా,అండగా ఉంటుందని బిజెపి ఆదోని అసెంబ్లీ కన్వినర్,మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్,జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్‌లు అన్నారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో నగర అధ్యక్షులు మహదేవ అధ్యక్షతన నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ వాత్స ల్య అనే పథకాన్ని తల్లి లేదా తండ్రి లేని మరియు అనాధ పిల్లల కోసం ప్రారంభించిందన్నారు. 18సంIIలలోపు రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కుటుంబాలు,పిల్లలకు ఆర్థికం లేదా ఇతరిత్ర విద్య,వైద్య మరియు అభివృద్ధి అవసరాల నిమిత్తం దరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి నెలకు రూ.4వేలు ఆర్థిక భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకం లక్ష్యం పిల్లల సంపూర్ణ అభివృద్ధి కొరకు రూపొందించడం జరిగిందన్నారు. అయితే రాష్ట్రంలో పథకం ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేశారని అసహనం వ్యక్తం చేశారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 15వ తేదీ వరకు సమయం ఉందని తెలిపారు. అర్హులైన పిల్లలందరు కూడా దరఖాస్తులను సంబంధిత అంగన్‌వాడి సెంటర్ లేదా ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. దరఖాస్తు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా స్థానిక బిజెపి నాయకులను సంప్రదించవచ్చని తెలిపారు. అర్హులైన పిల్లల కుటుంబాల వారు కూడా దరఖాస్తు చేసుకుని పథకం యొక్క లబ్ది పొందాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఓబిసి జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు రమాకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిస్వామి,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందుగౌడ్,నాయకులు వెంకటేష్,నాగేష్,బాలాజీ,మాధవ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ

**ప్యాపిలి ఏప్రిల్8(ప్రభాతవార్త):** పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ప్యాపిలి పట్టణంలోని ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను శనివారం డోన్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర ్వహించడానికి అవసరమైన ఏర్పాటు ్లు చేశామని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి అందోళన చెందకుండ పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యశాఖ అందుబాటులో ఉంచిన మందులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలలో ఎటువంటి అవకతవకలకు చోటు లేకుండ పకడ్బందీగా ఏర్పాటు ్లు చేశామన్నారు. పదవతరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట తాహసిల్దార్ చంద్రశేఖరవర్మ, వి.సుధాకర్‌రెడ్డి, సినియర్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

## మండలంలో ప్రారంభమైన మా నమ్మకం నువ్వే జగన్

**పరమాన్‌దొడ్డి(మంత్రాలయం),ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం మంత్రాలయం మండలంలో ప్రారంభమయ్యింది.ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం ప్రారంభించారు.పరమాన్‌దొడ్డితో పాటు సింగరాజనహళ్ళి,సు ంకేశ్వరి గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.గ్రామాల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.స్టిక్కర్లు అతికించి 8296082960 నంబర్‌కు మిస్డ్ కాల్ చేశారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు ఆర్థిక సహాయం

**ఆదోని రూరల్,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని కల్లుబావిలో ఏర్పాటు చేస్తున్న వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు బిజెపి ఓబిసి మోర్చ జాతీయ కార్యదర్శి పార్థసారథి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి వారసులుగా చెప్పుకోవడం ఎంతగానో గర్వించదగ్గ విషయమని చెప్పుకొచ్చారు. ప్రతి వాల్మీకి మహర్షి కుటుంబ సభ్యులు వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆకాంక్షించారు. అడిగిన వెంటనే తనవంతుగా ఆర్థిక సహాయం అందించిన పార్థసారథికి కల్లుబావి వాల్మీకి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి యువ నాయకులు కపటి ఉషా,రాజు,కల్లుబావి రాజు, కమిటీ సభ్యులు,వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అటోనుంచి కిందపడ్డ వ్యక్తికి తీవ్రగాయాలు

**: 108లో చికిత్సనిమిత్తం కర్నూలు అసుపత్రికి తరలింపు**

**పగిడ్యాల, ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** నందికొట్కూరు నుంచి ప్రాతకోట అటోలో లక్ష్మాపురం గ్రామానికి వెళ్తున్న మునిస్వామి బాదనమ్మ బావి దగ్గర అటోనుంచి ప్రమాదవ శాత్తు కింద పడ్డాడు. తీవ్రంగా గాయాలకు గురికావడంతో 108లో నందికొట్కూరు ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేసిన వైద్యుల సూచనలమేరకు కర్నూలు ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. గాయపడ్డ మునిస్వామికి చెవులో నుంచి రక్తం కారుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగము చేసుకోండి

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** కేంద్రము అధికారములో ఉన్న నరేంద్రమోడీ పేదల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టుతున్నాడని వాటిని సద్వినియోగము చేసుకోవాలని ఓబిసి జిల్లా యువమోర్చ ప్రదానకార్యదర్శి మందుల సీతారామయ్య అన్నారు. శనివారము ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో బాగంగా మందు సతారామయ్య బృందముఇందిర మ్మ కాలనీల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబందించిన కరపత్రాలను పంపినీ చేశారు. ఈసందర్భముగా సీతారామయ్య మాట్లాడుతూ ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌశల్ యోజన మూలదన పథకానికి రూ 200కోట్లు ,మత్స కారుల కోసం రూ 20 వేల కోట్లు, ప్రదాన మంత్రి మచ్చయోజన పథకము ఓబిసిలోని పేదల వర్గాలకు నైపుణ్యాభివృద్ది మరియు స్వయంయ ఉపాదికి సహాయం చేయడము ఓబిసిల కోసం సైనిక్ పాఠశాల్లోఓ కేంద్రీయ విద్యాలయాల్లోమరియు జేఎన్‌విల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నారని చెప్పారు. ఓబిసి విద్యార్థులకు ఫ్రీమెట్రిక్ స్కాలరిక్షప్,పోస్టు మెట్రిక్ స్కాలర్కిషప్ అలాగే నరేంద్రమోడీ సీట రిజర్వేషన్ కల్పిస్తున్నారని చెప్పారు. అలాగే నరేంద్ర మోడీ చారిత్రాత్మకమైన గొప్ప నిర్ణయం విద్యార్థులకు నీట్ రిసర్వేషన్ ఏర్పాటన్నారు. నూతన జాతీయ విద్యా విదానాన్ని ప్రవేశపెట్టి ఓబిసిల కోసం పుస్కలమైన అవకాశాలు అందిస్తున్నారని చెప్పారు.ఈకార్యక్రమంలో మల్లికార్జున సంచాలర జాతుల నాయకుడు రాముడులు పాల్గొన్నారు.

## అగ్రిమెంటు పేరుతో నా కడుపును కొట్టారు న్యాయం చేయండి

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** హజరత్ సయ్యద్ దస్తగిరి స్వామిని నమ్ముకున తన బార్య బిడ్డలను పోషించుకుంటే గ్రామాబివృద్ది పేరుతో అగ్రిమెంటు పేరు చెప్పి తన కడపు కోట ్టరని రేవనూరు గ్రామానికి చెందిన ముళ్ల సాదిక్ వుశేని విలేకర్లకు చెప్పారు. అ వికలాంగు అ వేదన ప్రకారము తాను 30సంవత్సరాల నుండి దర్గా వద్ద దేవుని పటాలు, బొమ్మలు అమ్ముకుంట జీవనము సాగించే వాడినని చెప్పారు.ఇలాంటి తరుణంలో గ్రామంలో పెద్ద మనుషులు గ్రామానికి అదాయం కావాలి నీ గుడిసే పీకి వేయాలని అక్కడ రూములు కట్టుతున్నారని అవి పూర్తి అయిన వెంటనే నీకు ఇస్తామని చెప్పి అగ్రిమెంటు వ్రాసి



ఇచ్చారు. అయితే పూర్తి అయిన పిదప మాట మార్చి తన కడును కోట్టుతున్నారని వాపోయారు. ఈవిషయంపై స్థానిక పోలీసులను అశ్రయించారు స్పందన లేదు. అలాగే జిల్లా స్థాయి అదికారులను కూడా కలిశారు పలుకడము లేదనివాపోయారు.ఇలాంటి తరుణంలో హైకోర్టును అశ్రయించారు దీనితో వారు రెచ్చి పోయి మామీదనే కోర్టుకు పోతావా అని అంటున్నారు. గతంలో తాను పంచాయితీకి పన్ను కూడా చెల్లించే వాడనని వాపోయారు. దీనితో జిల్లా పంచాయితీ అదికారులు స్పందించి వికలాంగుడైన తనకు న్యాయం చేయాలని కోరారు.

## వై.యస్.ఆర్.విలేజ్ హెల్త్ క్లినిక్ తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**నందికొట్కూరు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరులోని డా.వై.ఎస్.ఆర్.విలేజ్ హెల్త్ క్లినిక్, పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను, నంద్యాల జిల్లా వైద్యాధికారి డా.ఆర్.వెంకటరమణ శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. క్లినిక్‌లలో రోగులకు అందుతున్న సేవల గురించి ఆరా తీసారు. ఎన్.సి.డి.-సిడి సర్వే పకడ్బంధిగా నిర్వహించాలని, మాతా శిశు సంరక్షణ చర్యలు తీసుకోవాలని, క్లినిక్‌లకు వచ్చే ప్రతి గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు జాగ్రత్తగా సేవలు



అంధించాలని, రక్త హీనత జబ్బు లేకుండా ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మందు బిళ్ళలు మరియు క్యాల్షియం మందు బిళ్ళలు అంధించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మరియు ఆర్.బి.ఎస్.కె., ఆర్.కెఎస్‌కె కార్యక్రమాన్ని పకడ్బంధిగా నిర్వహించాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. అనంతరం పట్టణంలోని 27వ అంగన్వాడీ కేంద్రాన్ని, బ్రాహ్మణకొట్కూరు అంగన్వాడి డి.యం.హెచ్.ఓ. తనిఖీ చేసి గర్భవతులకు, బాలింతలకు ఇచ్చే మందులు నిత్యం అంగన్వాడీ కేంద్రంలో ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణకొట్కూరు మెడికల్ ఆఫీసర్ డా.జి.సుబ్రమణ్యం, పట్టణ అర్బన్ మెడికల్ ఆఫీసర్ శ్యానిప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

## 10న పగిడ్యాలకు ఎంఎల్ఏ తొగురు అర్థర్ రాక

**పగిడ్యాల, ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** నందికొట్కూరు ఎంఎల్ఏ తొగురు అర్థర్ పగిడ్యాలకు 10వతేదీన (సోమవారం )ఉదయం 9గంటలకు వైయస్సా అర్ మూడవ విడత అసరా చెకు ్కలను పంపిణీ చేసేందుకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు ఎపిఎం శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ 756 పొదుపు గ్రూపులకు రూ. 6.82 కోట్లు అసరా చెక్కులను ఎంఎల్ఏ తొగురు అర్థర్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు పొదుపు గ్రూపు మహిళా సభ్యురాళ్లు, అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఎపిఎం శ్రీనివాసులు కోరారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**– రూ.15,000 అందజేసిన ప్రదీప్‌రెడ్డి – అన్నిరకాలుగా అండగా ఉంటామని హామీ**

**రచ్చుమర్రి(మంత్రాలయం),ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో విద్యుత్ షాక్‌తో నగర్ల చిన్ననాగప్ప అనేవ్యక్తి మృతిచెందిన విషయం పాఠకులకు తెలిసిందే.ఇందులో భాగంగా మృతి కుటుంబాన్ని వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి శనివారం పరామర్శించారు.చిన్న నాగప్పమృతదేహానికి పూలమాల వేసి నివాళుల



ర్పించారు. అంత్యక్రియల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు రూ.15,000 ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని కుట ంబ సభ్యులకు అన్నిరకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం

**వెలుగోడు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** పట్టణంలోని మూడవ సచివాలయ పరిధిలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ వేల్పుల జైపాల్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అంధించడం జరిగిందని చేసిన పనులు చెప్పడమే జగనన్న నీవే మా నమ్మకం అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇంటింటికి జగనన్న స్టిక్కర్లను వారి అనుమతితో స్టిక్కర్లను ఇళ్ళకు అతికించారు. కార్యక్రమంలో వైకాపా టౌన్ అధ్యక్షులు ఎం.ఇలియాస్‌ఖాన్, గృహ రథసారదులు, సచివాలయ కన్వీనర్లు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాలమర్రి పాఠశాలను తనిఖీ చేసి మండల విద్యాశాఖాధికారి సుభాన్

**పగిడ్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలోని పాలమర్రి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి సుభాన్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకం పరిశీలించారు. పప్పుచారు, పలచగా చేశారనీ, ఇలా చేస్తే చర్యలు తప్పవనీ మధ్యాహ్నం భోజన నిర్వాహకులను మండల విద్యాశాఖాధికారి సుభాన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాబోధనపై సమీక్షా సమావేశం

**పగిడ్యాల, ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** స్థానిక మండల విద్యాశాఖాధికార్యాలయంలో శనివారం సరైన విద్యాబోధనపై సమీక్షా సమావేశం మండల విద్యాశాఖాధికారి సుభాన్ అద్వర్యంలో జరిగింది. సమీక్షా సమావేశంలో జిల్లా కో-అర్డినేటర్ శ్రీధర్, మండల విద్యాశాఖాధికారి సుభాన్ సీర్పీలకు ఎండ్లైన్‌డేటా వందశాతం ఎంట్రీ, రీవెరిఫికేషన్ ఏవిధంగా చేయాలి పాఠశాలలో వందశాతం ఏవిధంగా చేయాలే దానిపై తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సిఆర్పీలు పాల్గొన్నారు.

## గో-సంరక్షణకు రూ.లక్ష విరాళం

**మంత్రాలయం,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గో-సంరక్షణకు ఓ భక్తుడు రూ.లక్ష విరాళం అందించినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు బెంగళూరు పట్టణానికి చె ందిన అనిష్ కుమార్ అనే భక్తుడు ఈ నగదును విరాళంగా అందజేసినట్లు పేర్కొన్నారు.విరాళం అందజేసిన భక్తుడిని శ్రీమఠ ం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవనకొండ,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండకు చెందిన రామాంజనేయులు అనే యువకుడు గతవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో స్నేహితులు, సన్నిహితులు కలిసి రూ.3,33,200లు శనివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందచేశారు. మృతుడికి భార్య,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు. మృతుడు పెట్రోల్ బంక్‌లో పనిచేసేవాడు. తోటి స్నేహితులందరు కలిసి మిత్రుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు నగదును అందచేశారు.

04 page 9_04 page 9.qxd 08-04-2023 PM 11:17 Page 1



# కుడుములాట.. తన్నుల సేవే.. మహాభాగ్యం..!

- చిన్నహోతూరంతా గులాబీ మయం
- వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం



**ఆస్పరి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శివయోగి సిద్దరామేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా చిన్నహోతూరు గ్రామంలో శనివారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, కుడుములాట, వీరభద్రస్వామి తన్నులసేవ, వసంతోత్సవంలు మహా భాగ్యంగా భావించారు. దేవాలయం ఆవరణంలో భక్తుల జనసందోహం మధ్య పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కానుకలు సమర్పించారు. అనంతరం పార్వతి పరమేశ్వరుల పెళ్లి సమయంలో అలిగిన పార్వతి వర్గీయులను శాంతింపచేయడానికి



పరమేశ్వరుని వర్గీయులు కుడుములతో అవమానించారని ఆ గ్రామ పెద్దలు చెబుతున్నారు. దేవాలయం దగ్గర వీరభద్ర స్వామి అవతారంలో ఉన్న పూజారి కుమారస్వామి తలపై తట్ట పెట్టుకొని త్రిశూలం చేతిలో పట్టుకొని ఓం నమశివాయ అంటూ భక్తులను తంతూ తిరగడం అక్కడ ఆనవాయితీ. ఆయన తన్నుకోసం భక్తులు ఎగబడి ఆయనతో తన్నించుకుంటే కోరినకోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. అనంతరం వీరభద్రస్వామికి గ్రామస్తులు మిరపకాయల పొగపెట్టి శాంతింపచేస్తారు. వీరభద్రస్వామి ఉగ్రహస్తుడై గ్రామపెద్దలు ఇలా తన్నడం ఆచారమన్నారు. అలాగే కళ్యాణం అనంతరం పార్వతి అలిగి వెళ్లడంతో వీరభద్రస్వామి వర్గీయులు వెళ్లి వారికి నచ్చజెప్పి తీసుకొస్తారు. పార్వతి, వీరభద్రస్వామి వర్గీయులు బుక్కుపిండి సేవా కార్యక్రమం నిర్వహించారు. వీరభద్రస్వామి వేషంలో కుమారస్వామి ఆలయంలో నుండి బయటకు వచ్చి తన్నుల సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో గత కొన్నేళ్లుగా రంగులాట కోసం ఆనవాయితీగా ఉన్న ఐదుగుంతలు ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది వసంతోత్సవం రోజు ఆ గుంతల నుండి ఒక్కో గుంత నుండి ఒకబిందె గులాబీరంగు తీసుకొచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వసంతోత్సవాన్ని, సిద్దరామేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో కూర్చోబెట్టుకొని నందికోలు సేవతో మేళతాళాలతో గ్రామ పురవీధుల గుండా చిన్నా,పెద్ద తేడాలేకుండా మహిళలతో పాటు వసంతోత్సవాన్ని



ఘనంగా జరుపుకున్నారు. ఈ వసంతోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఆస్పరి ఎస్ఐ వరప్రసద్ ఆద్వర్యంలో పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఇటీన మంజునాథ్,సర్పంచ్ హరికృష్ణ, ఎంపిటిసి మౌనిక,వైసిపి నాయకులు బసవరాజు,ఉద్దెపాటి విజయ్, రిటైర్డ్ విఆర్ఓ వీరభద్రగౌడ్,మాజీ సర్పంచ్‌లు వరదరాజులు, మధు, నెట్టెప్ప, విక్రమ్,తిమ్మప్పచౌదరి,పీరా,వీరభద్రస్వామి, శ్రీనివాసులు,ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్, రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఎస్ఐ మృతి

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 8, ప్రభాతవార్తః** నంద్యాల త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిసు_్తన్న దూదేకుల మౌలి బాష (60) గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం హార్ట్‌స్టోక్ రావడంతో కుటుంబ సభ్యులు ఇండస్ అసుపత్రిలో చేర్పించారు. చికిత్స నుంచి కోలుకోలేక అర్థరాత్రి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కర్నూరులు జిల్లా నందు 1987 సంవత్సరం బేతంచర్ల పోలీస్‌స్టేషన్ నందు కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. ఆదోని, రేవనూరు, నంద్యాల ట్రాఫిక్, జొన్న గిరి పోలీసు స్టేషన్లలో కానిస్టేబుల్‌గా పనిచేశారు. 2004లో హెడ్‌కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొందిన ఆయన నంద్యాల తాలూక, చాగలమర్రి, ఆళ్లగడ్డ తదనంతరం ఏఎస్ఐగా శిరివెళ్ల, వెలుగోడు పోలీసుస్టేషన్లలో ప్రజలకు సేవలు చేశారు. 2021లో ఎస్ఐగా ప్రమోషన్ తీసుకొని నంద్యాల త్రీటౌన్ నందు విధులు నిర్వహించడం జరిగింది. సంఘటన తెలుసుకున్న జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, సిఐ నరసింహులు, రూరల్ సిఐ రవీంద్ర, ఎస్ఐ నాగరాజులు హుటాహుటిన పెద్దకొట్టాలకు చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలీస్‌శాఖలో 30 సంవత్సరాలు సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించారని, తమ అకస్మికంగా ఎస్ఐ మృతిచెందడం చాలబాధకరమని ఎస్పీ తెలిపారు. ఏ సమస్య వచ్చినా డిపార్టుమెంటు తరుపున నేరుగా తనను సంప్రదించవచ్చని ప్రభుత్వం రావాల్సిన బెనిఫిట్స్ త్వరగా మీకు అందించేందుకు ప్రయత్నిస్తానని హామి ఇచ్చారు.



## రన్‌ఫర్ జీసస్ కార్యక్రమంలో టిజి భరత్

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 8, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాస్టర్లు, పేద ప్రజలు ఏసు క్రీస్తు పుట్టిన ప్రాంతమైన బెత్లేహేము వెళ్లాలన్న కలను నేరవేర్చేందుకు తాను ప్రత్యేక చొరవ తీసుకుంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టిజి భరత్ అన్నారు. నగరంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. 13 సంవత్సరాలుగా ఈకార్యక్రమం చేయడం గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు ఈకార్యక్రమంలో పాల్గొనడం సంతోషించే విషయమన్నారు. దేవుడిపై నమ్మకంతో పెద్ద వాళ్లు సైతం రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. తమ టిజివి సంస్థల తరుపున కూడ క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో పాస్టర్లు, ప్రజలు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో నిరుద్యోగులకు పెద్దపీఠ

- కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి
- జాబ్ మేళా విజయవంతం

**కోడుమూరు,ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ హయంలోనే నిరుద్యోగులకు పెద్దపీఠ వేశారని కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక స్నేహ వినయాక కళ్యాణ మండపంలో నిర్వహించిన వైఎస్సార్ జగనన్న మేగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కోట్ల హర్ష మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఏ రా ష్ట్రంలో కూడా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని,కానీ ఆంధ్రరాష్ట్రంలో ఒక్క ఉద్యోగ అవకాశాలు కల్పించిన



ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అంతే గాక సచివాలయ,గ్రామ వాలెంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి లక్షలాధి మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం కోడుమూరులో వైసీపీ నాయకులు సంధ్య విక్రమ్ కుమార్ కూడా నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి,యువకులకు వివిధ రంగాలకు చెందిన ప్రైవేట్ కంపెనీలల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో 40 కంపెనీలకు చెందిన నిర్వాహకులు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో 700 మంది నిరద్యోగ యువతి, యువకులు పాల్గొనగా వీరిలో 400 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి,జీతూరి ప్రవీణ్‌కుమార్, వర్కూరు ఈశ్వరరెడ్డి,చనుగొండ్ల ప్రతాపరెడ్డి, రమేష్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## తర్తూరు జాతరలో ఏరులైపారుతున్న తెలంగాణ మద్యం



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ఒక వైపు తెలంగాణ మద్యం..మరో వైపు బెల్ట్‌షాపులతో తర్తూరు జా తరలో అక్రమ మద్యం ఏరులైపారుతుంది. అరికట్టాల్సిన ఎస్ఈబీ అధికారులు ఉలుకు పలుకు లేకుండా మిన్నకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. జాతరలో అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారన్నా పక్కా సమాచారం ఎస్ఈబీ అధికారులకు ఉన్నా కన్నెత్తి కూడా చూడకపోవడం విమర్శలకు తావిస్తుంది. రెండు రోజుల క్రితం ఎస్ఐ వెంకట సుబ్బయ్య ఆద్వర్యంలో జాతరలో తనికీ చేయగా 37 తెలంగాణ మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని మద్యం అమ్మకాలు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఎస్ఈబి అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో మద్యం మాఫియా మరింత రెచ్చిపోయి తర్తూరు జాతరలో అమ్మకాలు యధేచ్ఛగా చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జాతరలో ప్రత్యేక ద ృష్టి సారించాలని రంగనాథుని భక్తులు కోరుతున్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్,జిల్లా ఎస్పీ



**బనగానపల్లెరూరల్,ఏప్రిల్8,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక లాల్‌మసీదు నందు ఎంఐఎం నాయకుడు అమ్మబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు శనివారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అమ్మబా ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్,నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు హాజరయ్యారు.అనంతరం లాల్‌మసీదు నందు ముస్లిం మత పెద్దలు నిర్వహించిన ప్రార్థనలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లిం సోదరులకు అమ్మబా ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్,ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు విందును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు,ఎస్ఐ పి.రామిరెడ్డి, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ గెలుపు తధ్యం

- ప్రముఖులు పార్టీలో చేరుతున్న వైనం



**నంద్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్తః** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీని ఏశక్తి అడ్డుకోలేదని ప్రజావ్యతిరేకతతో వైసీపీ పార్టీ మనుగడ కోల్పోయిందని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. శనివారం నంద్యాల్లో ప్రముఖ న్యాయవాది మాజీ లీగల్‌సెల్ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి భూమా అఖీల ప్రియను కలిసి చర్చించారు. నంద్యాల నియోకవర్గంతో పాటు జిల్లాలో బంధువర్గం, నాయకత్వంతో ఉన్న వ్యక్తులు తాతిరెడ్డి తులసిరెడ్డి అధ్వర్యంలో ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును కలిసి టిడిపి పార్టీలో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ తీసుకున్నారు. నారా లోకేష్ పాదయాత్ర నంద్యాల జిల్లాలో పర్యటించే సందర్భంలో ఆయన అనుచరవర్గంతో పార్టీలో చేరేందుకు రంగం సిద్దం చేసుకున్నారు. ఈసందర్భంగా అఖీలప్రియతోను, జగత్‌విఖ్యాత్‌రెడ్డితో,భార్గవ్‌రామ్‌తో చర్చలు జరిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నంద్యాల పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాల్లో టిడిపి జెండా ఎగురువేయడం ఖాయమని వైసీపీ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నా గెలుపును అడ్డుకోలేరని వారు పేర్కొన్నారు. నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె గ్రామంలో కొన్ని దశాబ్దాలుగా రాజకీయ అనుబంధంతో కొనసాగుతున్న తులసిరెడ్డి పార్టీలో చేరితే టిడిపికి మరింత బలం చేకూరుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. గతంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి వెంబడి వుండి ఆయన ఆయన తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి గత ఎన్నికల్లో గెలుపుకు ఎనలేని కృషిచేసిన సంఘటనలున్నాయి. గ్రామంలో సర్పంచ్ పదవి కూడ తన అనుచరవర్గంకే చెందింది. వచ్చే ఎన్నికలోల టిడిపి గెలుపుకోసం తన వర్గం అంతా కలిసికట్టుగా కృషిచేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబును కుర్చోబెట్టెందుకు కంకణం కట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీనియర్ సిటిజన్ చింతల సుబ్బరాయుడు, వాల్మీకి నాయకుడు చాబోలు మండ్ల గుర్రప్ప, పబ్బూరి కృష్ణ, న్యాయవాది డా. జి. బాలస్వామి, టిటిఆర్ అసోసియేట్ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫథకాల్లో ఎపినే నంబర్ వన్

: ఇటిక్యాలలో గడప గడపకూ మన ప్రభుత్వంలో పాల్గొన్న కాటసాని



**ఇటిక్యాల(కొలిమిగుండ్ల), ఏప్రిల్ 8, ప్రభాతవార్త** ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్‌గా వుందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెర్కొన్నారు. శనివారం మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఇప్పటి వరకు అయా కుటుంబాలకు అందిన పథకాలపై జాబితాను ప్రజలకు పంపిణీ చేశారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమైందన్నారు. ఓవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, మరోవైపు అభివృద్ధిలో సైతం రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడం జరిగిందన్నారు. విద్య, వైద్య రంగాల్లో మునుపెన్నడూ లేని అభివృద్ధి నేడు కనిపిస్తోందని ఎమ్మెల్యే కాటసాని పెర్కొన్నారు. మరోవైపు రైతులకు అన్నివిధాలా చేయూతను అందిస్తూ రైతులను ఆదుకోవడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, పులి ప్రకాశ్‌రెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, నందకిశోర్‌రెడ్డి, నందిపాడు సర్పంచ్ గుర్విరెడ్డి, ఇటిక్యాల శేఖరరెడ్డి, కనకాద్రిపల్లె చంద్రశేఖర్‌రెడ్డి, గొర్విమానుపల్లె జగన్, మీర్జాపురం బాలహుశేనినాయుడు, కుమార్, నరసింహుడు, వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు తక్షణమే పరిష్కార మార్గం చూపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**కర్నూలు రూరల్,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో ఎస్సి,ఎస్టి కాలనీలో తాగునీటి సమస్యకు తక్షణమే పరిష్కార మార్గం చూపిన ఎమ్మెల్యే సుధాకర్‌కు వైసిపి నాయకులు సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్‌ను గార్గేయపురం వైసిపి నాయకులు సురేష్ ఆద్వర్యంలో ఎస్సి,ఎస్టి కాలనీ ప్రజలు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి సమస్యను చెప్పగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొత్తగా బోరు వేసుకోవడానికి బోరు వాహనాన్ని గార్గేయపురం గ్రామానికి పంపాలని ఉన్నతాధికారులను ఆదేశించడం జరిగింది. మంచినీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపిన కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌కు వైసిపి నాయకులు సురేష్,కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ పేద ప్రజల పార్టీ

- ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్తః** రాష్ట్రం బాగుపడాలంటే నిరుద్యోగ సమస్య తొలగాలంటే, పరిశ్రమలు రావాలంటే ప్రత్యేక హోదా సాధించాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతందని, పేద, బడుగు, బలహీనవర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆంధ్రప్రదేశ్ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతల మోహన్‌రావు, పట్టణ అద్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉకొట్టు శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలో బొమ్మలసత్రం, కాంతినగర్ ప్రాంతాల్లో యువనాయకుడు, మాజీ ఎఐసిపి అధ్యక్షులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దిగ్విజయంగా పూర్తిచేసిన విధానాన్ని వివరించారు. చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం అన్న కార్య క్రమంలో భారత్ జోడోయాత్రకు సంబంధించిన ఉత్తరాలను ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ప్రజలు కూడ ఈదేశాన్ని రక్షించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని పూర్తి విశ్వాసంతో ఉన్నారన్న రాహుల్‌గాంధీ మీద బిజెపి ప్రభుత్వం అనర్హత వేటు వేయడం స్వర్గీయమాజీ ప్రధాన మంత్రులు ఇంధిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించిన సంఘటనలు గుర్తుచేశారు. బిజెపి ప్రభుత్వంలో గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయని సామాన్య ప్రజలు బ్రతికేది కష్టంగా ఉందని వాపోయారు. కార్యక్రమంలో రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వైడి ప్రసాద్, చాబోలు సలీం, బ్రహ్మారెడ్డి, సత్యరాజ్, రత్నమయ్య, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**బేతంచెర్ల,ఏప్రిల్8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిమెంట్‌నగర్ గ్రామంలో వడ్డె దండిగల శివుడు(37) అనే వ్యక్తి శనివారం చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు దండిగల శివుడు భార్య అయిన శివలక్ష్మి ఏడు సంవత్సరాల క్రితం మృతి చెందింది.ఇతనికి ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.రెండుసార్లు ప్రమాదాలకు గురై కాళ్లు విరగడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనై మానసికంగా దెబ్బతిన్నాడు.దీంతో ఆర్థిక ఇబ్బందులు,మానసిక స్థితి సరిగాలేక చెట్టుకు ఉరివేసుకుని చనిపోయాడని తల్లి బీసమ్మ ఫిర్యాదులో



పేర్కొన్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.ఈ మేరకు కేసు నమోదుచేసి బనగానపల్లె ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత..

- గత మూడు సంవత్సరాల్లో ప్రభుత్వం విద్యారంగంపై చేసిన ఖర్చు రూ.35వేల కోట్లు
- దేశంలో ఎక్కడా లేని విధంగా నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత ప్రభుత్వానికే సొంతం
- విధుల పట్ల నిర్లక్ష్యం చూపితే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు
- ఏపి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

**పత్తికొండ,ఏప్రిల్ 8,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని గత మూడు సంవత్సరాల్లో విద్యారంగంపై రూ.35వేల కోట్లు ఖర్చు చేసిందని,దేశంలో ఎక్కడా లేని విధంగా నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికే సొంతమని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని హోసూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మద్దికెర మండల బురుజుల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, తుగ్గలి మండల కేంద్రంలో కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత హోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు,విద్యార్థులకు చేస్తున్న భోధన పద్దతులను పరిశీలించారు. ఉపాధ్యాయుల పాఠ్యాంశాలను పాఠ్య ప్రణాళిక ప్రకారం భోదిస్తున్నారా..లేదా..పరిశీలించారు. అలాగే విద్యార్థులతో క్లాస్ వర్క్ ఏవిధంగా చేయిస్తున్నారో పరిశీలించారు. విద్యార్థులు క్లాస్ వర్క్ చేయడం లేదని గుర్తించి ఆయన అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులతో క్లాస్ వర్క్ చేయించే భాధ్యత ఉపాధ్యాయుల మీద ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు నిర్ధేశిత సమయంలో పాఠాలను విద్యార్థులకు భోదించాలని సూచించారు. 6 నుండి 10వ తరగతి వరకు విద్యకు పునాదిలాంటిదని ఉపాధ్యాయులు ఆ తరగతుల్లో ఉన్న విద్యార్థులను స్వంత పిల్లల్లా భావించి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని సూచించారు. క్లాస్‌లో నిర్వహించే పరీక్షల ఫలితాలను పిల్లల తల్లిదండ్రుల దృష్టికి తీసుకుని వెళ్లేలా చర్యలు తీసుకోవాలని డిఈఓ



రంగారెడ్డిని ఆదేశించారు. పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ నిర్వహించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పత్తికొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాల,తుగ్గలి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి,డిఈఓ రంగారెడ్డి, సర్వశిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్,ఎంఈఓ మస్తాన్‌వలి,రంగస్వామి తదితరులున్నారు.

## జగనన్న ప్రభుత్వమే మళ్లీ కోరుకుంటున్నారు

-ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

**గోనెగండ్ల ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** ప్రజలు జగనన్న ప్రభుత్వమే కోరుకుంటున్నారని సంక్షేమ పథకాలు లబ్ది వివరిస్తూ గడప గడపకు వెళ్లినా,నాటి టీడీపీ ప్రభుత్వం చేసింది,ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం చేసిన దాని గురించి వివరించి భవిష్యత్తు గురించి వాకబు చేసినా సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నను తిరిగి సీఎంగా గెలిపించుకుంటామని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ శనివారం జగనన్న మా భవిష్యత్తు,మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం గోనెగండ్లలోని సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వలంటీర్లు,ప్రజా ప్రతినిధులు,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి గత టీడీపీ,ప్రస్తుత వైఎస్సార్సీపీ పాలనలోని తేడాలను వివరించారు.సంక్షేమ పథకాలు అందుతున్నాయా..? ఏమైనా సమస్యలు ఉన్నాయా ....తదితర ప్రశ్నలు అడుగుతూ వారి సమాధానాలు ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేసుకున్నారు.ప్రజల అనుమతితో వారి ఇంటి గోడలపై మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అతికించి,మొబైల్‌కు మరో స్టిక్కర్ అతికించి టోల్ ఫ్రీ నెంబరుకు మిస్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నసురుద్దీన్,మండల యూత్ ప్రెసిడెంట్ బందెనవాజ్,మండల జేసీఎస్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్,మురళి నాయుడు,మండల కన్వీనర్ దొరబాబు,కాశీరెడ్డి,శివరాముడు,కౌలుట్లయ్య స్వామి, జిలేబి రెడ్డి,కొండల్ ఖాజాబందెనవాజ్,పెట్ట అల్లాభాకాష్,చికెన్ రాజా, సచివాలయం కన్వీనర్లు,గృహసారథులు,వలంటీర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

